# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట




## ఎసిబికి చిక్కిన మిషన్ భగీరథ డీఈ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఎసిబి) ట్రాప్‌లో అవినీతి అధికారి మిషన్ భగీరథ డీఈ కే సంధ్యారాణి చిక్కారు. పాలకుర్తికి చెందిన కాంట్రాక్టర్ కమ్మగాని సురేష్ దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాలలో మిషన్ భగీరథ ఇంట్రా పైప్ లైన్లు పనులను చేశాడు. పనులు పూర్తయి 6 సంవత్సరాలు కావస్తున్నా పెండింగ్ రూ.1.05 లక్షలు ఇవ్వాల్సి ఉన్న బిల్లులు చేయకుండా ఆమె ఇబ్బందులు పెడుతుందని విసిగి వేసారిపోయిన కాంట్రాక్టర్ సురేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. 1.05లక్షల బిల్లుగాను డీఈ సంధ్యారాణి రూ.10వేలు డిమాండ్ చేయడంతో ఆమె సూచించిన కిందిస్థాయి అధికారికి ఫోన్ పే చేశాడు. వెంటనే రైడ్ చేసిన ఏసీబీ డీఎస్పీ వై రమేష్, సీఐ ఎస్ రాజు, ఎల్ రాజు, ఏసీబీ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. పక్కా ఆధారాలు సేకరించిన ఏసీబీ అధికారులు ఆమెను అరెస్ట్ చేసి పై అధికారులకు సమాచారం అందించి కోర్టులో హాజరు పరిచేందుకు వరంగల్‌కు తీసుకెళ్లారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా ఏసీబీ టోల్ ఫ్రీ నెం. 1094కు సమాచారం ఇవ్వాలని ఏసీబీ డీఎస్పీ రమేష్ సూచించారు.

# రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### రూ.14 కోట్లతో బుద్దారంలో రామప్ప చెరువు నుండి వంగపల్లివాని చెరువుకు పూర్తయిన ఫీడర్ ఛానల్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/గణపురం:** రైతును రాజుగా చూడాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్తన్న గణపురం మండలం లోని వివిధ గ్రామాలల్లో పర్యటించారు. గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలో రూ.14 కోట్లతో రామప్ప చెరువు నుండి వంగపల్లివాని చెరువుకు పూర్తయిన ఫీడర్ ఛానల్ పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నీటిని గేట్ వాల్వ్ తిప్పి దిగువకు వదిలారు. భూపాలపల్లి ప్రాంత రైతాంగానికి నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా, వ్యవసాయ అవసరాల నిమిత్తం సకాలంలో నీరు అందేలా ఈ ఫీడర్ ఛానల్ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతు సంక్షేమం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఎమ్మెల్యే అన్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నీటి సమస్య పరిష్కారానికి ఇది పెద్ద మైలురాయి అవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం గణపురం మండలంలోని మైలారం, గాంధీ నగర్, గణపురం, నగరంపల్లి, అప్పయ్యపల్లి, పరశురాంపల్లి, బసవరాజు పల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్తన్న ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరపాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, రైతులు ఉన్నారు.

### యువత మత్తు పదార్థాలకు
## దూరంగా ఉండాల్లి: కలెక్టర్



**ప్రజాపక్షం/మెదక్:** యువత, విద్యార్థులు సహా ప్రతీ ఒక్కరి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలంటే మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో శుక్రవారం డ్రగ్స్ నిర్మూలన అధికారులు పోలీసు సిబ్బందితో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావులు సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకం పెరిగిపోతూ, మహమ్మారి లా సమాజాన్ని, యువతను చెడు మార్గం వైపు నడిపిస్తుందన్నారు. వీటిని అలవాటు చేసుకోవడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు కలుగుతాయనీ, అనేక సందర్భాల్లో మానసిక, శారీరక, సామాజిక పరమైన సమస్యలకు లోను కావాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసగా మారడం వల్ల వారి కుటుంబాలు, దేశ సమాజం ప్రభావితం అవుతుందనీ తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం వల్ల:ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలు చూపుతాయనీనేర ప్రవర్తన,తో భవిష్యత్తు అవకాశాలను కోల్పోవాల్సి వస్తుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వృత్తి పరంగా, వ్యక్తిగతంగా, ఆరోగ్యంగా అభివృద్ధి చెందాలంటే మంచి అలవాట్లు అలవర్చుకుని, చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్స్ నిర్మూలన అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.

### గ్రామాలలో సాగునీటి వనరుల
## అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామాలలో సాగునీటి వనరుల అభివృద్ధి భూగర్భ జలాల నిల్వ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వల్మిడి, ముత్తారం గ్రామాలలో చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగునీటి వనరుల అభివృద్ధి, భూగర్భ జలాల నిల్వ, రైతాంగానికి శాశ్వత ప్రయోజనం కల్పించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.25కోట్ల చెక్‌డ్యాం నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి బీడు నేలను పచ్చని పంటలతో కలకలలాడేలా చేయడం మా ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో, పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్పర్సన్ మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుమార స్వామి, పార్టీ నాయకులు మానస, భాస్కర్, చంద్రయ్య, రవి, శ్రీనివాస్, నాగయ్య, మణెమ్మ, భాస్కర్, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం వేడుకలు బొర్రాయి సెంటర్ లో ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మత్స్యకార రాష్ట్ర ఉపాధ్యక్షులు గార ఆనంద్ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం అయన మాట్లాడుతూ, కొన్ని ఏళ్లుగా చేపలను పట్టుకొని అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న ఓడా బలిజ బెస్త ముదిరాజ్ మరి కొన్ని కులాల కుటుంబాలు ఈరోజు వీధినా పడ్డాయి తెలంగాణ ప్రభుత్వం తరతరాలుగా చేపల వృత్తినె నమ్ముకొని బ్రతికే మాకు చెరువుల మీద చేపలు పెట్టుకునే హక్కులను కాలరాస్తున్నారు. చెరువుల ను నమ్ముకొని బ్రతుకుతున్న ఓడా బలిజ బెస్త ముదిరాజ్ కులస్తులను కాదని ఒక కులానికి చేపలు పట్టారాని వారికి ప్రభుత్వం చేపలు పట్టడం నేర్పి వాళ్ళ వృత్తి కానె కాదు మాకు దక్కవలసిన హక్కులను వారికీ అప్పాజెప్పడం మరి అన్యాయం ఇది ఎక్కడి న్యాయం మేము ఈ గడ్డపైన పుట్టాము ఇక్కడే బ్రతుకుతున్నాము. చెరువుల పైన చేపలు పట్టుకునే హక్కులను మమ్ముల్ని కాదని వారికీ హక్కుల్ని కల్పించడం ప్రభుత్వం సొసైటీలు ఇవ్వడం సబ్సిడీలు ఇవ్వడం విడ్డురం ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని మాకు దక్కవలసిన పొందవలసిన హక్కులను వేరే కులం వాళ్ళు కాలరాస్తుంటే చుస్తూ ఊరుకొం మా భూములు మా చెరువులు మా చేపలు పట్టుకునే మాకు హక్కులు మాకు దక్కెవరకు పోరాటం ఆగదు శుక్రవారం మండల కేంద్రంలో మొట్ట మొదటి సారి ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను మా మత్స్యకారుల ఉద్యమానికి బీసీ సంఘాలు మద్దతు తెలపడం మాకు చాలా సంతోషం మా మత్స్యకార ఉద్యమాన్ని ఇంకా



బలోపేతం చేస్తూ చెరువుల మీద ఓడ బలిజ బెస్త ముదిరాజ్ బిడ్డలకు హక్కులను పొందే వరకు పోరాటం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం అధ్యక్షులు కోడెల నరేష్, కార్యదర్శి ఎగ్గడి అర్జున్, తాళ్లూరి మధుకర్, మహేష్ నూతి వెంకటేశ్వర్లు, బెస్త (గంగపు) సంఘం జిల్లా అధ్యక్షులు మాటూరి ఏడుకొండలు ఓడ బలిజ మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు తిరుపతి, కళల రాంబాబు, పబ్బోజు సత్యనారాయణ చారి, పలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఫార్మసీలో అమ్మ వేణుకు డాక్టరేట్ ప్రదానం

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీ ఫార్మాస్యుటికల్ సైన్సెస్ విభాగం నుండి హన్మకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన పరిశోదకుడు అమ్మ వేణు కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. స్టడీస్ ఆన్ నెఫ్రో ప్రొటెక్టివ్ అండ్ యాంటీ ఆక్సిడెంట్ ఆక్టివిటీ అఫ్ ఇండియన్ మెడిసినల్ ప్లాంట్స్ అనే అంశంపై ప్రొఫెసర్ వై. నర్సింహా రెడ్డి పర్యవేక్షణలో సమర్పించిన పరిశోదనాత్మక సిద్ధాంత గ్రంధానికి అమ్మ వేణు కు డాక్టరేట్ ప్రదానం చేసినట్టు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ రాజేందర్ తెలిపారు. అమ్మ వేణు ప్రస్తుతం నగరం లో గల శ్రీ శివాని కాలేజ్ అఫ్ ఫార్మసీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అమ్మ వేణు డాక్టరేట్ అవార్డు అందుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఎస్‌టిఒ కార్యలయంలో ఏం జరుగుతోంది..?

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట పర్వతగిరి రాయపర్తి మండలాలకు కేంద్రంగా పనిచేస్తున్న ఎస్‌టీవో కార్యాలయంలో పరిపాలనా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైపోయింది. డీఎలు, ఆరోగ్యపరమైన బిల్లు, ఇతర ఆర్థిక ఫైళ్లన్నీ ఈ కార్యలయంలోనే క్లియర్ కావాల్సి ఉండగా.. కార్యాలయంలో సిబ్బంది హాజరే పెద్ద సమస్యగా మారింది. సాంకేతికంగా ఐదుగురు సిబ్బంది ఉండాల్సిన చోట ఒక్క సీనియర్ అసిస్టెంట్ ఒక్క ఎ స్‌టీవో తోనే మొత్తం పనులు నెట్టుకొస్తుండటం ప్రజలను ఆశ్చర్యంలో ముంచేస్తోంది.

**ఒకరు లీవ్.. ఇంకొకరు నెలలో రెండు మూడు సార్లు మాత్రవే వస్తాడు**

**ఈ విషయం పై ఎస్‌టీవో సదానందంను వివరణ కోరగా..**

ఒక సీనియర్ అసిస్టెంట్ లీవ్‌లో ఉన్నాడు, జూనియర్ అసిస్టెంట్ 2022 లో జాయిన్ అయిన ప్పటినుండి నెలలో ఒకటి రెండు సార్లు మాత్రమే వస్తాడు, గంట పని చేస్తే మరో గంట బెంచ్‌పై పడుకొని రెస్ట్ తీసుకోవాల్సి వస్తోంది. ఆరోగ్య పరిస్థితి బాగోలేదు కాబట్టి మానవతా దృకృథంతో చూస్తున్నాను అని వెల్లడించారు. ఇక డిపార్ట్‌మెంట్‌కి ఈ విషయం తెలిపారా అని అడగగా అందరికి తెలుసు అని సమాధానం ఇచ్చారు. ఈ పరిస్థితి మూడు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతుందన్న విషయాన్న బయట పెట్టింది. సూమారు 60వేలనుండి 70 వేల వరకు జీతం తీసుకుంటూ నెలలో రెండు రోజులు మాత్రమే హాజరయ్యే ఉద్యోగిని కాపాడుతున్న ఎస్‌టీవో తీరు ఉద్యోగ వర్గాల్లో తీవ్ర విమర్శలకు తావిస్తుంది. జిల్లా కలెక్టర్ విచారణ చేస్తే నిజానిజాలు అన్నీ బయటపడతాయి.. మూడు మండలాలకు చెందిన 80కి పైగా ప్రభుత్వ శాఖల బిల్లులు, జీతాలు, ఆర్థిక సంబంధిత ప్రతాలు ఈ కార్యలయంలోనే క్లియరెన్స్ పొందాలి, సిబ్బంది హజరు లేకపోవడంతో పని గాడిన పడక ప్రభుత్వ శాఖలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/ఖానాపూర్:** నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని వేపచెట్టు తండా గ్రామ పరిధిలోని కోమటిపల్లి తండాలో ఆంగోత్ జీవన్ కుమార్ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు రాజు నాయక్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, భూక్య సురేష్, గుగులోతు బద్రు, గుగులోతు దేవ్, పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతగా ఐడిబిఐ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/హనుమకొండ :** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రుల్లో పేషెంట్లకు మరింత మెరుగైన సేవలందించేందుకు ఐడీబీఐ బ్యాంకు వారు అవసరమైన వైద్య పరికరములను అందించడం అభినందనీయమని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం డిప్యూటీ జనరల్ మేనేజర్ సుష్మ రామరాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమకొండకు 2 అనస్తీసియా ఎక్విప్మెంట్,2 బేబీ వార్మర్లు, 5 మానిటర్లు,1 సెక్షన్ మిషన్ అందించారు.ఈ సందర్భంగా డీజీఎం సుష్మ రామరాజు మాట్లాడుతూ పేషంట్లకు ఉపయోగపడే పరికరములను అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ పవన్ కుమార్ మేనేజర్లు నాగరాజు ,ప్రేమ్, డాక్టర్లు, ఆసుపత్రి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని హసన్ పర్తి మండల విద్యావనరుల అభివృద్ధివిద్యాశాఖ అధికారి ఏ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో జెడ్ పిహెచ్ఎస్ ప్రభుత్వపాఠశాలలో సూదిరెడ్డి నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ అభినందన సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుడే విద్యార్థికి విలువైన పాఠ్యగ్రంథం అనే మాటకు అక్షర రూపం, రేపటి భరతవానికి సంస్కారవంతులైన పౌరులను అందించే బాధ్యతను స్వీకరించిన బడిలో బోధనతో విద్యార్థుల మనుషుల నాటుకున్న ఉత్తమ గురువర్యులన్నారు.సహా ఉపాధ్యాయులకు స్నేహపూరిత స్ఫూర్తినిచ్చిన ఆదర్శమూర్తులు పాఠశాల ప్రగతికి శాయశక్తుల కృషి చేసిన మార్గదర్శకులుగా పేర్కొన్నారు.విధి నిర్వహణలో వృత్తిని దైవంగా భావించిన కార్య దీక్ష దక్షులు అంకిత భావం ,ఆదర్శం ,సహనం సహకారం ,సాధు భాషణంతో సేవా తత్పరులు ,సౌమ్యులు, నిర్మల మనస్కులు, నిజాయితీపరులుగా సహా చరులు,విద్యార్థులు గ్రామస్తులు దాతలు అధికారుల ఆదరాభిమానాలు చూరగొన్న సూది రెడ్డి,రమా దేవినాగేశ్వరరావుకు ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యురాలు కోడం. అరుణ బిక్షపతి,పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులు మందల తిరుపతిరెడ్డి ఫలిత శ్రీహరి, సోషల్ ఫోరంఅధ్యక్షులు వి నరసయ్య గ్రామానికి సంబంధించిన ముఖ్యులు గంగిల మధుసూదన్ రెడ్డి, గోలి సత్యనారాయణ రెడ్డి ,ఎర్ర ప్రకాష్ ,వెంకట్ రంగారెడ్డి ,మాజీ సర్పంచ్ పాడి .రామ కృష్ణారెడ్డి ,వెలిసి రోజు మురళి, వీరబోయిన, తిరుపతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల అటెండర్స్ హాజరైనారు.



# కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**ప్రజాపక్షం/వేలేరు :** తెలంగాణ రాష్ట్ర ప్రజాసాంస్కృతిక కళాకారులను రాష్ట్రప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇవ్వాలని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుడుముల కుమార్,గౌరవఅధ్యక్షుడు రొయ్యల రాజు అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని శాలపల్లిలో జరిగిన తెలంగాణ రాష్ట్రమహాసభల సంధర్భంగా హనుమకొండ జిల్లా నూతన కమిటి,వేలేరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రసాధనలో కళాకారులదే కీలక పాత్ర అని కొనియాడారు తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలను తమకళాప్రదర్శనల ద్వారా ఏకతాటిమీదికి తీసుకువచ్చిన కేవలం కళాకారులకే చెందుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత నాటి ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు నివ్వలేదని గుర్తు చేశారు నేడు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కళాకారులను విస్మరిస్తూ కళాప్రదర్శనలు వివిధ కాంట్రాక్టర్లకు ఇవ్వడం వలన ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు మొండిచేయే మిగిలందని అన్నారు.నేడు రాష్ట్రవ్యాప్తంగా కళాకారులు ఏకంకావల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్రవ్యాప్తంగా ఐక్యపోరాటాలతోనే మనహక్కులు సాధించుకోవడంకోసం సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని అన్ని రాష్ట్రాలలో ఉన్నటువంటి ఎండోమెంట్ కమీషనర్ ద్వారా అన్ని ఇ ఓ లకు నోటీస్ పంపించి అన్ని పుణ్యక్షేత్రాలలో,బ్రహ్మోత్సవాలలో,కళావేధికలలో కళాప్రదరశ్నలు జరిగేలా కోరాలని తెలిపారు కార్యక్రమంలో రాష్ట్రకమటీ సభ్యులు రొయ్యల రాజు, కుడుముల కుమార్, కొయ్యడ చంద్రయ్య, బొజ్జ ఇందు, మంచోజు సత్యనారాయణ,పెద్దమ్మ రజిత, అన్నారపు రాధిక, గోలి కవిత, నీలం కుమార్, జిల్లా కమిటీ సభ్యులు మారుపాక వెంకటస్వామి, మేకల జాను, సట్ల కవిత, మండలకమిటీ సభ్యులు స్వరూప, వెంకటలక్ష్మీ , చంద్రమౌళి, రాజమ్మ, కవిత, పాల్గొన్నారు.



# ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడం సమష్టి బాధ్యత

**ప్రజాపక్షం/దుగ్గొండి :** ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడం సమిష్టి బాధ్యత అని పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యవేక్షించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు , ప్రోగ్రాం అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాల వివరాల యొక్క ఘనాం కాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ప్రజల అవసరాల కొరకు ప్రభుత్వము ఏర్పాటు చేసినవి అందులో పని చేస్తున్న ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ప్రజలకు అందించవలసిన సేవలను సమయ పాలన పాటించి ఎలాంటి అంతరాయం కలగకుండా సేవలందించాలని సూచించారు. ప్రోగ్రాం అధికారులు ప్రతి మెడికల్ ఇన్స్టిట్యూట్ ను క్రమము తప్పకుండా పర్యవేక్షణలు చేస్తూ ఫలితాలు రాబట్టడానికి సిబ్బందిని ప్రోత్సహించాలన్నారు. వర్షాల వల్ల అంటు వ్యాధులు రాకుండా తీసుకున్న జాగ్రత్తలు సంతృప్తికరంగా ఉన్నాయని, మలేరియా, డెంగ్యూ కేసులు విజృంభించకుండా చూడాలని ఆదేశించారు. సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల పైన నిరంతరము సర్వేల ద్వారా తెలుసుకొని పరీక్షలు చికిత్సలు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ కిరణ్ రాజ్ ,డాక్టర్ రాకేష్ పల్లె దావకాన వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపిపి

**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె మల్లయ్య గత మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతూ హాస్పటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందగా ఆయన పార్థీవ దేహాన్ని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు శుక్రవారం సందర్శించి ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి బోడ పూలు నాయక్, మాజీ ఉప సర్పంచ్ మేడిద కుమార్, యూత్ నాయకులు వడ్డే రాజశేఖర్, పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు పిఓ సహకరించాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు పిఓ సహకరించాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్ డిమాండ్ చేసారు.శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద అఖిలపక్ష నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇసుక లారీ ఢీకొనడంతో అంబేద్కర్ విగ్రహం ధ్వంసమైందని ఇసుక లారీల అధిక స్పీడు డ్రైవర్ల నిర్లక్ష్యం దీనికి కారణమని అన్నారు. ధ్వంసమైన విగ్రహాన్ని మళ్లీ అక్కడే కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడానికి అఖిలపక్ష నాయకులు, ప్రజలు తీసుకున్న నిర్ణయం మేరకు పిఓ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకుడు సముద్రాల తిరుపతి, గడ్డం స్వామి, మైనారిటీ నాయకుడు ఉస్మాన్‌ఖాన్, దళిత సంఘాల నాయకులు నల్లబూగ ధర్మయ్య, పాల్గొన్నారు

## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న క్వారీ కాంట్రాక్టర్లు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**ఇసుక లోడింగ్‌లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న క్వారీ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని బిజేపీ మండల అధ్యక్షుడు రాంషెట్టి మనోజ్ ఆధ్వర్యంలో నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఒక్కో క్వారీలో క్కో విధంగా లోడింగ్ పేరిట రూపాయలు 3600 నుండి 4100 వరకు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, ప్రశ్నిం‍చిన వారిని క్వారీ సిబ్బంది బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు.క్వారీల్లో అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు దడిగెల వెంకటేష్, కొక్కు రాకేష్, మహేష్ పాల్గొన్నారు.

## అసత్యపు ఆరోపణలతో ప్రజలను తప్పదోవ పట్టించలేరు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**అసత్యపు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరని డిసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి మంచినీళ్ల దుర్గయ్య, యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు పర్సవేణి నగేష్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లేతకరి రాజబాబు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. సుప్రీం కోర్టును శ్రీధర్ బాబు ప్రభావితం చేస్తున్నరని అనడం సరికాదని సిబిఐ విచారణ అనంతరం పుట్ట మధు ప్రెస్‌తో మాట్లాడిన తీరు సుప్రీంకోర్టు ధిక్కరణ కిందికి వస్తుందని అన్నారు.కోర్టులను ప్రభావితం చేసే శక్తి సామర్థ్యాలు వ్యక్తులకు ఉండవని గమనించాలని,వామన్‌రావు దంపతుల హత్య వీడియోలు నిజం కాదా అని ప్రశ్నించారు.

## చెకుముకి పోటీల్లో ప్రథమ స్థానంలో డిస్నీల్యాండ్ విద్యార్థులు

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** మండల స్థాయిలో డిస్నీ ల్యాండ్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ రాజేష్ ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక వారు శుక్రవారం చెకుముఖి టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీ పరీక్షల్లో దామెర మండలంలోని 12 ప్రభుత్వ పాటశాలలు, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో డిస్నీల్యాండ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సుంకరి ప్రణోజ్ కుమార్ పదో తరగతి, మాలోతు నితిన్ 9వ తరగతి, కురాట్కర్ శివరామకృష్ణ 8వ తరగతి విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. విజయం సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీ నివాసం, శోభారాణి, రాకేష్ భాను, దినేస్ చందర్ హర్షం వ్యక్తం చేశారు.
ఈ చెకుము ఖి టాలెంట్ పరీక్షల నిర్వహణ కార్యక్రమానికి రి టైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ రాములు, ఎన్ ఐటీ రిటైర్డ్ ప్రొ ఫెసర్ సీపీ రామారావు, కొగిల్వాయికి చెందిన గెజిటెడ్ హెచ్ఎం రమేశ్ విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన, మూఢ నమ్మకాలపై తీసుకోవాల్సిన చ ర్యల గురించి వివరించారు. డిస్నీ ల్యాండ్ విద్యార్థు లు ప్రథమ స్థానాన్ని సాధించడంతో ఉపాధ్యాయు తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## జిల్లా ఎస్పీగా సిరి శెట్టి సంకీర్త్

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీగా సిరి శెట్టి సంకీర్త్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ జారీచేసింది. గతంలో ములుగు ఏటూరు నాగారంలో ఏఎస్పీగా పనిచేసిన సంకీర్త్ ను ఆ తరువాత అభినందించారు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఏడీసీగా బాధ్యతలు నిర్వహించారు. ఇక్కడ పనిచేసిన కిరణ్ ఖరే బదిలీపై డిప్యూటీ కమిషనర్ సౌత్ జోన్ హైదరాబాద్ కమిషనరేట్ కు వెళ్లారు. శుక్రవారం జరిగిన బదిలీల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీగా నియామక మయ్యారు.

## వసతి గృహాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:**రెసిడెన్షియల్, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో రెసిడెన్షియల్, సంక్షేమ వసతి గృహాలలో సౌకర్యాలు, సమస్యలు, మెనూ అమలు, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ జిల్లా కోఆర్డినేటర్లు, వసతి గృహాలు పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, అన్ని రెసిడెన్షియల్, వసతి గృహాల ప్రిన్సిపాళ్లు, హెచ్ ఎంలు, ఎస్ఓలు, హెచ్‌డబ్ల్యుఓలు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డైట్, కాస్మొటెక్ చార్జీలు పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంతకు ముందు ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం నిర్వహించామని, అది అమలు జరగడం లేదని అంటూ ఇకనుండి అమలు చేయాలని సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యం చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, బిసి, ఎస్సి సంక్షేమ అధికారి ఇందిర, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ నవీన్ రెడ్డి, వసతి గృహాల పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ప్రిన్సిపాళ్లు, వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజుగా చూడాలన్నదే సిఎం లక్ష్యం



**ప్రజాపక్షం/గణపురం:**రైతును రాజుగా చూడాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్తన్న గణపురం మండలం లోని వివిధ గ్రామాలల్లో పర్యటించారు. గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలో రూ.14 కోట్లతో రామప్ప చెరువు నుండి వంగపల్లివాని చెరువుకు పూర్తయిన ఫీడర్ ఛానల్ పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నీటిని గేట్ వాల్వ్ తిప్పి దిగువకు వదిలారు. భూపాలపల్లి ప్రాంత రైతాంగానికి నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా, వ్యవసాయ అవసరాల నిమిత్తం సకాలంలో నీరు అందేలా ఈ ఫీడర్ ఛానల్ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతు సంక్షేమం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఎమ్మెల్యే అన్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నీటి సమస్య పరిష్కారానికి ఇది పెద్ద మైలురాయి అవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం గణపురం మండలంలోని మైలారం, గాంధీనగర్, గణపురం, నగరంపల్లి, అప్పయ్యపల్లి, పరశురాంపల్లి, బసవరాజు పల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్తన్న ప్రారంభించారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందిస్తుంది

**ప్రజాపక్షం/రేగొండ:** రేగొండ మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించినట్లు రేగొండ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైనాల దేవేందర్ తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ లో తొమ్మిది పాఠశాలల నుండి ప్రైవేటు, ప్రభుత్వ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా వైనాల దేవేందర్ ఉండగా ముఖ్యఅతిథులుగా రేగొండ ఎస్సై రాకేష్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేగొండ మాట్లాడుతూ గత 36 ఆరు సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచేందుకు మన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, అందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు గణిత, సైన్స్, సాంఘిక శాస్త్ర తో పాటు సామాజిక అవగాహన అంశాలపై పాఠశాల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు టాలెంట్ టెస్టను నిర్వహిస్తుందని ఇందుకు కారకులైన జన విజ్ఞాన వేదిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొగాకుల రాధాకృష్ణ కు అభినందనలు తెలిపారు. ప్రైవేటు పాఠశాల ల విభాగంలో వాణి విద్యాలయం మొదటి స్థానం దక్కించుకుంది. మొదటి స్థానం సాధించిన పాఠశాలలు ఈనెల 28న జిల్లాస్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలిపాక సునీత, హరిత భాను, రమేష్, పాల్గొన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరాలు దిగ్విజయంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**సరస్వతి అంత్యపుష్కరాలను దిగ్విజయంగా నిర్వహించేందుకు భక్తుల సౌకర్యాల ఏర్పాట్లపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. కాళేశ్వరం ఈ ఓ కార్యాలయంలో శుక్రవారం సరస్వతి అంత్యపుష్కరాలు,కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్రణాళిక తదితర అంశాలపై రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, ఆర్ అండ్ బి, పంచాయతి, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్, విద్యుత్, ఇరిగేషన్, మిషన్ భగీరథ,తదితర శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శాఖల వారిగా చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే ఏడాది కాళేశ్వరం క్షేత్రంలో మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు జరగనున్న సరస్వతి అంత్యపుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై ముందుగానే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.శాఖల వారిగా చేపట్టాల్సిన పనులపై స్పష్టమైన ప్రణాళికలు, అంచనా నివేదికలు, మార్పులు, చేర్పుల వివరాలను తయారు చేసి త్వరితగతిన సమర్పించాలని సూచించారు.ఈ సంవత్సరం మే 15 నుండి 26 వ తేదీ వరకు జరిగిన సరస్వతి పుష్కరాలను వైభవంగా నిర్వహించామని, అదే తరహాలోనే సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.తాగునీటి సరఫరా, పారిశుధ్యం, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, తాత్కాలిక సౌకర్యాల ఏర్పాటు, వసతి, వైద్య సదుపాయాలు తదితర అంశాలను శాఖల వారిగా సమన్వయంతో పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, దేవాలయ ఈఓ మహేష్, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, విద్యుత్తుశాఖ డీఈ పాపిరెడ్డి, డివిజనల్ పంచాయతి అధికారి మల్లికార్జున్ రెడ్డి, తహసీల్దార్ రామారాతవు, ఇరిగేషన్ డీఈ ప్రకాష్, దేవాదాయ శాఖ ఏఈ అశోక్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పరిసరాల్లో బ్యాండ్ మేళం సినిమా షూటింగ్

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం పరిసర ప్రాంతాల్లో బ్యాండ్ మేళం సినిమా షూటింగ్ ను ఈ నెల 27 నుండి 29 వరకు నిర్వహించనున్నట్లు చిత్ర యూనిట్ పేర్కొంది. సినిమాలో కొన్ని కీలక సన్నివేశాలు కాళేశ్వరం పరిసర ప్రాంతాలలో చిత్రీకరించనున్నట్లు ఈ సందర్భంగా చిత్ర యూనిట్ బృందం తెలిపారు. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ బృందం శుక్రవారం కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కష్టపడిన ప్రతి ఒక్కరికి అవార్డు అంకితం:కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామటౌన్:** అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేస్తేనే కేంద్ర, రాష్ట్ర స్థాయిలో పలు అంశాలలో జిల్లాకు అవార్డులు వచ్చాయని వాటిని కష్టపడిన ప్రతి ఒక్కరికి అంకితం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముమ్ముందు కూడా జిల్లాను అన్ని రంగాలలో ఉన్నత స్థానాలలో నిలబెట్టేందుకు ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో అందరం భాగస్వామ్యం కావాలన్నారు.మనం చేసే ప్రతి పనికి సంబంధించిన లబ్ది భవిష్యత్ తరాలకు తప్పకుండా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఆర్డీవో వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్డీవో వసంత, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి నర్సింహుని దర్శించుకున్న ఫారెస్ట్ చీప్ కన్జ్యూలేటర్

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో ప్రసిద్ధి గాయించిన ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు శ్రీ హేమాచల శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి ఆలయంలో శుక్రవారం ఫారెస్ట్ చీఫ్ కన్జులేటర్ కాలేశ్వరం సర్కిల్ అధికారి ప్రభాకర్ దర్శించుకున్నారు. ముందుగా వారిని ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు స్వాగతం పలికారు తరువాత వారి పేరు శ్రీ లక్ష్మి నృసింహ స్వామి మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత గుడి పురాణం చింతమణి జలపాతం మహిమలు వివరించి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు శేష వస్త్రలు ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ అందచేసారు. వీరి వేంట తాడ్వాయి ఏటూర్ నాగరం ఎఫ్‌డిఓ లు మంగపేట ఎఫ్అర్ఓ అశోక్ కుమార్, డిఅర్ఓ సెక్షన్ అధికారులు కోటేశ్వరరావు, హనుమా సుజాత, ప్రశాంత్ కుమార్, సౌజన్య, బేస్ క్యాంపు సిబ్బంది ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చెకుముకి పోటీలో విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/కమలాపూర్:**కమలాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎన్ఐటి ప్రొఫెసర్ అజిత్ రెడ్డి, జెవివి ఉపాధ్యక్షులు శ్రావణ్, కమలాపూర్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు హాజరయ్యారు. విద్యార్థులతో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయని వారు అన్నారు. అనంతరం పాఠశాలకు చెందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్లు చంద్రమోహన్ రెడ్డి, బి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజాపక్షం/కమలాపూర్:**శ్రీ వినాయక ఫిజియోథెరపి క్లీనిక్ ఆరుషి హస్పటల్ వారి ఆధ్వర్యంలో రేపు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని కమలాపూర్ మండల కేంద్రంలోని రామాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు వైద్య నిపుణులు డాక్టర్ గుండు రాకేష్, హోమియో వైద్య నిపుణులు డాక్టర్ సాయి దీప్తి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజిషియన్, జనరల్ సర్జన్, ఫ్యామిలి ఫిజీషియన్, ఎమర్జెన్సీ ఫిజీషియన్, ఫిజయోథెపీ వైద్య నిపుణులు ఈ శిబిరంలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఉచిత కన్సల్టేషన్ వైద్యం అందించబడునని, పూర్తి వివరాల కోసం 9014565006 అనే నెంబర్ ను సంప్రదించాలని కోరారు. రేపు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## రైతు సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: రైతు సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం మండల కార్యదర్శి బెల్లం కొండ వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఏఐకేఎస్, సీఐటీయూ, ఏఐఏడబ్ల్యూ సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యుత్ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తుందన్నారు. కనీస మద్దతు ధర చట్టం, కొనుగోలు గ్యారంటీ చేయాలని, నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు మినలాపురం ఎల్లయ్య, వ్యకాస మండల అధ్యక్ష, కార్యదర్శులు రాములు, పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని హిమ్మత్‌నగర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం జి పద్మ, హెచ్‌ఎం మంగు జయ ప్రకాశ్ అన్నారు. శుక్రవారం మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2025 జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ కార్యక్రమం స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకుని చక్కని క్రమశిక్షణతో మూఢ నమ్మకాలను తరిమి కొడుతూ సమాజానికి, దేశానికి మూఢ నమ్మకాలు లేని నూతన సమాజాన్ని నిర్మించడంలో అందరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటి సభ్యులు శ్రీనివాస్, మండల జేవీవీ బాధ్యులు శ్రవణ్‌కుమార్, రాజిరెడ్డి, పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సంగ్రామ రణనినాదం వందేమాతరం

ప్రజాపక్షం/పాలకుర్తి: స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో దేశభక్తులకు తారకమంత్రం లాగా పనిచేసిన వందేమాతరం గీతం 150 ఏళ్ల పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యా నిలయం విద్యార్థులతో మానవహారం సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు రవి కుమార్, జిల్లా నాయకుడు రవి మాట్లాడుతూ లక్షలాది మంది యువత దేశ మాత విముక్తి కోసం తమ తన్, మన్, ధన్ సర్వస్వాన్ని త్యాగం చేయడానికి వందేమాతర గేయం ప్రేరణ కల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాలయం కరెస్పాండెంట్ రవీందర్, బీజేపీ నాయకులు నిరంజన్ రెడ్డి, సోమేశ్వర్, సంతోష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

ప్రజాపక్షం/జనగామ టౌన్: మండలంలోని పెద్ద పహాడ్ గ్రామంలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా, ఆరోగ్య, నైపుణ్యాల అభివృద్ధికి ఉద్దేశించి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను దత్తత తీసుకోవడంతోపాటు అప్‌గ్రేడ్ మై క్లాస్ సంస్థ సహకారంతో కళ్ల జోడుల పంపిణీ, వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీపీ చైర్మన్ శిరీష, హైస్కూల్ హెచ్‌ఎం శ్రీహరి, వెన్నెల, రాజు, ఆంజనేయులు, నరేష్, పాల్గొన్నారు.

## స్పెషల్ పోలీస్ రాష్ట్ర విపత్తు స్పందన దళం సిద్ధం



ప్రజాపక్షం/గోవిందరావుపేట:మేడారం జాతరకు ఈ సంవత్సరం లక్షలాది మంది భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో ఐదవ బెటాలియన్ తెలంగాణ స్పెషల్ పోలీస్ రాష్ట్ర విపత్తు స్పందన దళం ములుగు బృందం అత్యంత సమగ్రతతో విస్తృతమైన ప్రణాళికతో జాతరకు సంబంధించిన అన్ని రక్షణ చర్యలకు సిద్ధమవుతుంది ఐదవ బెటాలియన్ తెలంగాణ స్పెషల్ పోలీస్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నదాని ప్రకారం ఈసారి జాతర సమయంలో యాత్రికుల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ఎస్‌డిఆర్‌ఎఫ్ పలు ప్రత్యేక బృందాలను రూపొందించి వాటిని కీలక ప్రాంతాల్లో మోహరించనున్నారు ఈ బృందాలు నదీ తీరాలు చెరువులు అడవి మార్గాలు రద్దీ కూడళ్ల వద్ద నిరంతరం పహారా నిర్వహించనున్నారు ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందికి జాతర సమయంలో ఏవైనా ఎమర్జెన్సీ పరిస్థితులు ఏర్పడినపుడు వెంటనే స్పందించేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అవసరమైన రక్షణ పరికరాలు కమ్యూనికేషన్ సదుపాయాలు సిద్ధాంగా ఉంచబడ్డాయి భారీ జనసందోహంలో రక్షణ చర్యలు ఎలా తీసుకోవాలి నీటి మునిగే ప్రమాదాలు అత్యవసర వైద్య సహాయం వంటి అంశాల్లో ప్రత్యేక వ్యాయామాలు నిర్వహించారు ప్రజలకు త్వరితగతిన సహాయం అందించేందుకు ఎస్‌డిఆర్‌ఎఫ్ పోలీస్ శాఖ అటవీ శాఖ రెవెన్యూ వైద్య విభాగాలతో సమన్వయం బలోపేతం చేయబడుతుంది ఇందుకు గాను ములుగు జిల్లా కలెక్టర్ దావాకర టీ ఎస్ సాకారంతో ఎస్‌డిఆర్ ఎఫ్ ఐదవ తెలంగాణ ప్రత్యేక పోలీస్ బృందం శుక్రవారం సమీప రామప్ప కొలనులో బోట్ రైడింగ్ గజ ఈతగాల శిక్షణ డీప్ డ్రైవర్స్ నీటి విప్పత్తు నిర్వహణ వాటర్ రిష్యూ వంటి అంశాల ను అభ్యసించారు ఈ కార్యక్రమంలో ఐదవ బెటాలియన్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం ఆర్ ఐ సాయి బాబు ఆర్ స్ ఐ రఘు ఎస్‌డిఆర్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేసముద్రం పిఏసిఎస్ పాలకవర్గం పునర్నియామకం

కేసముద్రం/ప్రజాపక్షం: రెండు నెలల క్రితం డిసిఓ ద్వారా రద్దు చేయబడిన కేసముద్రం పిఏసిఎస్ పాలక మండలి కోర్టు తీర్పు ద్వారా శుక్రవారం తిరిగి బాధ్యతలు చేపట్టారు. పిఏసిఎస్ పరిధిలో చేపట్టిన ధాన్యం కొనుగోళ్లు, నిధులలో జరిగిన అవకతవకలను కారణం చూపుతూ మహబూబాబాద్ జిల్లా సహకార అధికారి 2025 సెప్టెంబర్ 14 న రద్దు చేయబడింది. దీనిని సవాల్ చేస్తూ పాలకవర్గం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి తమ వాదనలు వినిపించడంతో కోర్టు తీర్పు ప్రకారం పిఏసిఎస్ పరిధిలో ఎలాంటి నిధుల దుర్వినియోగం లేదని తిరిగి బాధ్యతలు చేపట్టడానికి 2025 నవంబర్ 19న డిసిఓ జీవో జారీ చేయగా, శుక్రవారం పాలకవర్గం తిరిగి తమ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ దీకొండ వెంకన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. చైర్మన్ దీకొండ వెంకన్న, వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డిలు మాట్లాడుతూ కేసముద్రం పిఏసిఎస్ ను గ్రేడ్ సి నుండి గ్రేడ్ ఏ కు తెచ్చిన ఘనత ప్రస్తుత పాలకవర్గానిదే నని, సొసైటి కార్యాలయానికి విరాళంగా ఇచ్చిన సుమారు కోటి 50 లక్షల విలువ గల భూమిని అన్యాక్రాంతం కాకుండా రూ.21 లక్షలతో నూతన కార్యాలయ నిర్మాణం, రూ.36 లక్షలతో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణం చేపట్టామని తెలిపారు. ధాన్యం, మొక్కజొన్నల కొనుగోలు ద్వారా వచ్చిన కమిషన్ నుండి రూ.50 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసామని, ప్రభుత్వం నుండి రూ.28 లక్షల కమిషన్ రావాల్సి ఉందని తెలిపారు. రైతులకు సేవా చేస్తున్న పాలకవర్గానికి కోర్టు తిరిగి అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్ లు బీరం గోపాల్ రెడ్డి, నూనావత్ శ్రీనివాస్, కొట్టం మహేందర్, కాలేరు లక్ష్మయ్య, మర్రి యాకన్న, సపావట్ నంద, గుగులోత్ రాంజీ నాయక్, తోట శోభనాగన్న, బొడ్డు లక్ష్మీ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ



కేసముద్రం/ప్రజాపక్షం: శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఉప్పరపల్లి గ్రామంలో గ్రామ మత్స్య సహకార సొసైటి పర్సన్ ఇంచార్జీ జెనిగల అనిల్ కుమార్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జెనిగల అనిల్ కుమార్ మాట్లాడుతూ ముదిరాజ్ లను బిసి–డి నుండి బిసి–ఎ కు మార్చాలని, గౌడ, నేత కార్మికుల మాదిరిగానే 50 సం॥ పైబడిన ముదిరాజ్ కార్మికులకు పెన్షలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సొసైటి కార్పోరేషన్ కు రూ.1000 కోట్లు నిధులు కేటాయించి ముదిరాజుల అభ్యున్నతికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్, ఉప్పరపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎలబోయిన సారయ్య, బోనగిరి ఉప్పలయ్య, బోనగిరి వీరయ్య, అంకిరెడ్డి యాకయ్య, శాగంటి రాములు, అరిగె విజేందర్, జెనిగల చంద్రయ్య, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ టీచర్లకు టెట్ రద్దు చేయాలి

ప్రజాపక్షం/మరిపెడ: సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, సీపీఎస్ రద్దు సహా ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ టి ఎస్ యు టి ఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ మండలంలో జరిగిన 12వ మహాసభలో ఈ మేరకు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు మురళీ కృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం 2011 వరకు టెట్ అవసరం లేదని చెప్పి, ఇప్పుడు ఉపాధ్యాయులందరికీ టెట్ తప్పనిసరి చేయడం శోచనీయమన్నారు. ప్రభుత్వం పునరాలోచించి, సర్వీస్ టీచర్లకు టెట్‌ను రద్దు చేయాలని ఆయన కోరారు.ప్రభుత్వంఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని మురళీ కృష్ణ డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ బిల్లులను చెల్లించాలని ఆయన కోరారు.అదే విధంగా, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వెంటనే ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ సమస్యల కోసం టీఎస్ యూటీఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో , జిల్లా ఉపాధ్యక్షులు నామా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి నంది గామ జనార్దనా చారి జిల్లా కమిటీ సభ్యులు ఎండి అబ్దుల్ అజీజ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.లింగా నాయక్, సిహెచ్ ప్రభాకర్ లు మోడల్ స్కూల్ రాష్ట్ర బాధ్యులు నాగరాజు, రంజిత్ లు మండల ప్రతినిధులు నెహ్రూ, కళ్యాణి, దేవ్లా, మురళీకృష్ణ,గోవర్ధన్, మంగు, యాకయ్య,వెంకన్న లు తదితరులు పాల్గొన్నారు.

## గీతన్న రణభేరికి వేలాదిగా తరలి రండి

ప్రజాపక్షం/గూడూరు: కల్లుగీత కార్మిక రణభేరికి విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పొనుగంటి వీరన్న పిలుపునిచ్చారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు పోరాటాల పేరిటిగడ్డ సూర్యాపేట పట్టణంలో ఈనెల 28 29 30 వ తేదీన భారీ ప్రదర్శన గోప్పబహిరంగ సభ ఉంటుందని ఈసభకు గీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా దానికి సంబంధించినటువంటి కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈకార్యక్రమంలో కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.

## కెటిఆర్, బిఆర్‌ఎస్‌ను ఎదుర్కోలేకనే అక్రమ కేసులు

ప్రజాపక్షం/ములుగు: కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అక్రమాలపై పోరాడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను ఎదుర్కోలేకనే అక్రమ కేసులు పెడుతున్నారని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఎలాంటి అవినీతి జరగని ఫార్ములా ఈ కార్ రేస్‌లో విచారణకు ఏసిబి అనుమతి ఇస్తూ గవర్నర్ అనుమతి తెలపడంతో కాంగ్రెస్, బిజెపిలు బిఆర్ఎస్ పార్టీపై కలిసి కుట్రలు చేస్తున్నాయనేది తేటతెల్లమయ్యిందని, బిఆర్ఎస్‌ను కట్టడి చేయడానికి కెటిఆర్‌ను ఎదుర్కొవడానికి రేవంత్‌రెడ్డి, బిజెపి కలిసి పనిచేస్తున్నాయన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చినప్పుడు, ఎన్నికలు వచ్చినప్పుడు ఇలాంటి కేసుల అంశాన్ని తెరపైకి తెచ్చి రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడన్నారు. కెటిఆర్‌కు బిఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని, మీరు చేసే కుట్రలను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటామన్నారు.

## నిబంధనలు పాటించని ప్రయివేట్ పాఠశాలలో చర్యలు

ప్రజాపక్షం/ములుగు: జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికి వాటిపై ఎలాంటి పర్యవేక్షణ లేకుండా ఉండడంతో దానికి తోడు జిల్లా ఉన్నతాధికారుల అండదండలతో ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ ములుగు జిల్లా కార్యదర్శి టివిల్ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి బ్రిలియంట్ స్కూల్, వివేకవర్ధిని హైస్కూల్ రెండు కలిపి ఒకే చోట ఆ యొక్క పాఠశాల విద్యాబోధన చేయడం ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అయినప్పటికి జిల్లా విద్యాశాఖ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు ఆ యొక్క పాఠశాలను సందర్శించకపోగా ప్రయివేట్ పాఠశాల యజామాన్యానికి సహకరిస్తూ ఉండడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పాఠశాల భోజన తరగతులు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న బ్రిలియంట్, వివేకవర్ధిని స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## చెకుముకి సైన్స్ టెస్ట్ జన విజ్ఞాన వేదిక

ప్రజాపక్షం/గోవిందరావుపేట:ఎంఆర్సి లో మండల స్థాయి చెకుముకి సైన్స్ టెస్ట్ జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ కోర్ర రఘురామ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ టెస్టులో మండలంలోని పదవ హై స్కూల్స్ పాల్గొని టెస్ట్ రాయడం జరిగింది ఇందులో మొదటి స్థానంలో మెరిట్ హైస్కూల్ గోవిందరావుపేట రెండవ స్థానంలో జెడ్పీహెచ్ చల్వాయి మూడో స్థానంలో ఏ హెచ్ ఎస్ కర్లపల్లి నిలవడం జరిగింది ఈ మూడు పాఠశాలల విదార్థినీ విద్యార్థులు ఏటూరునాగారంలో జరిగే జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు హాజరు కావలసి ఉన్నది. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఈక లక్ష్మీనారాయణ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## డాక్టరేట్ పట్టా అందుకున్న ఎంపిడిఓ అద్వైత

ప్రజాపక్షం/ఖానాపూర్: ఖానాపురం మండల ఎంపిడిఓ డాక్టర్ వనపర్తి అద్వైత డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. చైతన్య విశ్వవిద్యాలయంలో ఆర్గానిక్ కెమిస్ట్రిలో పిహెచ్‌డి పూర్తి చేసి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్‌ను అందుకున్న అద్వైతను పలువురు అభినందించారు.

# సిద్దిపేటలో పెండింగ్‌లో ఉన్న ఇంటినెంబర్లు కేటాయించాలి

### మాజీ మంత్రి హరీష్‌రావు





**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట మున్సిపాల్టీని దక్షిణ భారతదేశంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుకున్నామని..క్లీన్ అండ్ గ్రీన్ సిద్దిపేటగా నిత్యం విరజిల్లాలని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. సిద్దిపేటకు క్రీన్ అండ్ గ్రీన్, సేవ్ సిద్దిపేటగా పేరుందని ఆ పేరును నిరంతరం నిలబెట్టుకునేలా మున్సిపల్ అధికారులు పనిచేయాలన్నారు. చెత్త సేకరణలో మార్పు రావాలన్నారు. రోడ్లపై చెత్త వేయకుండ చర్యలు తీసుకోవాలన్నారు. విచ్చలవిడిగా చెత్త రోడ్లపై వేస్తున్నారని మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ అధికారులు వార్డుల వారిగా అవగాహన కల్పించాలన్నారు. పచ్చని పరిశుభ్రత సిద్దిపేటగా ఎప్పుడు కొనసాగాలన్నారు. ఇంటి అనమతి విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఇంటి నెంబర్స్ ఇవ్వటంలో ఎందుకు అలసత్వం అవుతుంపదని ఆరా తీశారు. ఇంటి నెంబర్ చాల పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వచ్చే వారం రోజుల్లో పెండింగ్‌లో ఉన్న ఇంటినెంబర్లు దరఖాస్తులు పూర్తి చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఆదర్శ ఆవార్డుల సిద్దిపేటను ఎల్లప్పుడు నిలబెట్టాలని చెప్పారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, వైస్‌చైర్మన్ కనకరాజు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సిద్దిపేట ఇందిరానగర్ జడ్పి హెచ్ఎస్ పాఠశాల అంటే తనకు ఏంతో ఇష్టమని. ఉపాధ్యాయులు ఏంతో క్రమశిక్షణతో పనిచేస్తారని, మంచి ఫలితాలు సాధిస్తారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. రాష్ట్రంలో టాప్ స్కూల్స్‌లో సిద్దిపేట ఇందిరానగర్ మూడవ స్థానంలో ఉందని ..ఇం కోంచేం ఫెసిలిటి ఇవ్వగలిగితే ఇంకా ముందుకు వెళ్తామన్నారు. శుక్రవారం ఇందిరానగర్ జడ్పిహెచ్ఎస్‌లో కంప్యూటర్ ల్యాబ్‌ను మాజీ మంత్రి హరీష్‌రావు ప్రారంభించి మాట్లాడారు. ల్యాబ్, డైనింగ్ హాల్ కావాలని అడిగారని.. అవి నెలరోజుల్లో సమకూరుస్తానని, అవసరమైతే తన సొంత డబ్బులతో ఏర్పాటు చేస్తానన్నారు. తాను ఏది చేయాలనుకున్న మొదట చేసేది ఇందిరానగర్ స్కూల్‌కు చేస్తానన్నారు. కంప్యూటర్ ల్యాబ్ ఇంజనీరింగ్ పిల్లలతో పోటీపడేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇక్కడి విద్యార్థులు విద్యతో పాటు జాతీయ స్థాయిలో రాణిస్తున్నారన్నారు. విద్యార్థి అనాష్ జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్‌కు కెప్టెన్‌గా ఉండటం మనకు గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఈ పాఠశాల సీటు కోసం సిఫారసులు రావటం ఈ పాఠశాల గొప్పతనమన్నారు. విద్యార్థుల పదవతరగతిలో ఉత్తమమైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆనంతరం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు 311 మందికి 71 లక్షల 50 సిఎం సహాయనిధి చెక్కులను మాజీ మంత్రి హరీష్ రావు అందచేశారు. వైస్ చైర్మన్ జంగిటికనకరాజు , కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## చలో మాల సభను విజవంతం చేయండి, పోస్టర్‌ను అవిస్కరించిన మాల నేతలు



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** ఈ నెల 23వ తేదిన హైద్రాబాద్ చలో మాల చలో హైద్రాబాద్ లో బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతు శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో మాల మహానాడు సంఘం సిద్దిపేట జిల్లా ఇంచార్చి బోజు రవిందర్ అధ్వర్యంలో అక్కన్నపేట చౌరస్తాలో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రవిందర్ మాట్లడుతూ కె కె సుప్రీం కోర్టు సూచనలకు విరుద్ధంగా 2011లో జనబా లెక్కలతో సరైన ఎంపరికల్ డేటా ప్రకారం కులాల వారిగా చేసిన ఎస్సీ వర్గీకరణ ను ప్రస్తుత ప్రభుత్వం విరవించుకోవాని రోస్టర్ పాయింట్ల కేటాయింపు తిరిగి పరిశీలించి జీవో 99ప్రకారం మాలలతో పాటు ఇతర కులాలను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యాక్షుడు యాసశ్రీనివాస్ , నియోజకవర్గ అద్యక్షులు నోముల బాలయ్య, తో పాటు నాయకులు రాజమౌళి, సావుల శ్రీనివాస్, అరే శరత్, బోడ్డుమల్ల సంపత్, రాజయ్య, వెన్నరాజు, మాసం కొంరయ్య, ప్రసాద్ పాల్గోన్నారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/కొల్చారం :** నేడు నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రం లోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో జిల్లా ఇన్చార్జి మంత్రి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేయడం జరుగుతుందని తహసిల్దార్ శ్రీనివాస చారి ఒక ప్రకటనలో వెల్లడించారు. కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులందరూ మధ్యాహ్నం ఒంటిగంట వరకు సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ కు రాగలరని తహసిల్దార్ తెలిపారు.

## ఎంఈఓగా పదవి బాధ్యతలు స్వీకరించిన వెంకటస్వామి



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండల విద్యాధికారిగా మనోహరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి నియామకం అయ్యారు. గతంలో విద్యాధికారిగా పనిచేసిన మల్లేశం స్థానంలో ఆయనను నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటస్వామి శుక్రవారం విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. మనోహరాబాద్ మండలంలో విద్య ప్రమాణాల పెంపుకు అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు సాగుతానని తెలిపారు. ఉపాధ్యాయ సంఘ నాయకులు వెంకటస్వామిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్‌పై.. అవగాహన కలిగి ఉండాలి

### ట్రాఫిక్ ఎసిపి వెంకట్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండడంతో పాటు ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరమని మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి, అల్వాల్ ట్రాఫిక్ సిఐ శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా లక్ష్మక్కపల్లి ఆర్వీఎం మెడికల్ కళాశాల విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించిన సందర్భంగా వారు మాట్లాడారు. ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలు, యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ తదితర అంశాలపై మెడికల్ కళాశాల విద్యార్థులను చైతన్యం చేశారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ర్యాగింగ్ భూతానికి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా డ్రగ్స్ వినియోగంతో సమాజంలో చిన్న చూపు, దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యువత సరదాగా మొదలు పెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి భవిష్యత్తును నాశనం చేస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని మసలు కోవాలని సూచించారు. విద్యతోనే చక్కటి భవిష్యత్తు ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకొని చెడ్డ పేరు తెచ్చుకోవద్దని హితవు పలికారు. ఆదేవిదంగా విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని, తోటి విద్యార్థులతో సోదర భావంతో మెలగాలని చెప్పారు. అలాగే లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు రహదారి నియమ నిబ ంధనలను పాటించాలని వివరించారు. మెడికల్ కాలేజీ డీన్ఓ శ్రావణ్ కుమార్, డైరెక్టర్ గోపీ కృష్ణ, సీఈఓ దేవరకొండ శ్రీనివాస్ రావు, విజిలెన్స్ ఆఫీసర్ రవి కుమార్, సీఎస్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాకు ప్రతేక స్పోర్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలి



ప్రజాపక్షం/మెదక్ : మెదక్ జిల్లా ఉద్యోగుల కోసం ప్రత్యేక స్పోర్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు అశోక్ శుక్రవారం డిమాండ్ చేశారు. జిల్లా క్రీడాకారులకు అవకాశం దక్కకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మెదక్ సర్కిల్‌కు చెందిన ఉద్యోగులు ప్రస్తుతం జరుగుతున్న క్రీడా కార్యక్రమాలు “స్పోర్ట్స్ కౌన్సిల్ మెదక్” పేరుతో నిర్వహింపబడుతున్నప్పటికీ, ఆ కౌన్సిల్‌లో సిద్ధిపేట,సంగారెడ్డి జిల్లాల ఉద్యోగులు సభ్యులుగా చేరుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితిలో క్రీడా కార్యక్రమాల్లో అవకాశాలు ప్రధానంగా సిద్ధిపేట, సంగారెడ్డి జిల్లాలకు చెందిన ఉద్యోగులకు మాత్రమే ఎక్కువగా లభిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా మెదక్ జిల్లా ఉద్యోగులు, ఆటగాళ్లకు తగిన ప్రోత్సాహం అవకాశాలను కోల్పోతున్నారని వివరించారు. మెదక్ జిల్లా ప్రతిభను పక్కనపెట్టే పరిస్థితిని సృష్టించడమే కాక, జిల్లా స్థాయి ప్రాతినిధ్యాన్ని దెబ్బతీస్తోందని, అందువల్ల, మెదక్ జిల్లా ఉద్యోగుల సమగ్ర అభివృద్ధి న్యాయబద్ధమైన అవకాశాల కోసం, మెదక్‌కు ప్రత్యేకంగా “మెదక్ స్పోర్ట్స్ కౌన్సిల్” ఏర్పాటు చేయడం అత్యవసరమన్నారు.ఈ కార్యక్రమానికి మద్దతుగా మెదక్‌కు చెందిన ఉద్యోగులు, ఆటగాళ్లు అందరూ ఏకమవ్వవలని కోరారు.

## అనాథ వృద్ధురాలికి ఇల్లు నిర్మించిన అరికేపూడి సేవా ట్రస్ట్



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** అరికే పూడి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాథ వృద్దిరాలికి ఇల్లు నిర్మించి వైభవంగా గృహ ప్రవేశం చేసిన ఉధాంతం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని పీర్లపల్లిలో జరిగింది. గ్రామానికి చెందిన సీపతి బాలమ్మ భర్త చంద్రయ్య దంపతులది నీరు పేద కుటుంబం. వీరు తమకున్న పెంకుటిల్లులో నివాసం ఉంటు జీవనం సాగించారు. గత కొన్ని సంవత్సరాల క్రితం భర్త చంద్రయ్య ఆనారోగ్యంతో మృతి చెందడంతో బాలమ్మ ఒంటరిగానే జీవనం సాగిస్తుంది. ఉన్న పెంకుటిల్లు కూలిపోవడంతో మరు గుదోడ్డినే అవాసంగా చేసుకోని ఉంటుంది. ఇటీవల బఆలమ్మ దీన స్థితిపై మీడియా ద్వారా వెలుగులోకి రావడంతో విషయం తెలుసుకున్న అరికేపూడి సేవా ట్రస్ట్ చైర్మన్ డా. రఘు మూడు నెలల క్రితం గ్రామాన్ని సందర్శించి బాలమ్మ పరిస్థితిని గమనించిన ఆయన బాలమ్మకు గూడు కల్పించాలన్న నిర్ణయానికి వచ్చి వెంటనే ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఇటీవల ఇంటి నిర్మాణం పూర్తి కావడంతో శుక్రవారం రూరల్ మీడియా సంస్థ వ్యవస్థాపకులు శ్యాంమోహన్‌తో కలిసి వేడుకగా బాలమ్మ గృహ ప్రవేశం చేసి సహాపంక్తి భోజనం చేశారు.

## బ్యాంకింగ్ సేవలపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భారతీయ బ్యాకింగ్ వ్యవస్థఆర్థిక అవగాహన అనే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. శుక్రవారం శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో ఏరాటు చేసిన కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ మేనేజర్ నాగభూషణం మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే పొదుపు అలవాటు చేసుకోవాలని సూచించారు. పొదుపు ఖాతా, దాని వలన కలిగే ప్రయోజనాలు, ఖాతాను ఎలా నిర్వహించాలనే దానిపై వివరించారు. అలాగే స్వర్ణనిధి డిపాజిట్ పథకం, దాని ప్రయోజనాలపై బ్యాకింగ్ ఉత్పత్తులపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాడెంట్ కొత్త నర్సింహారెడ్డి,బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఇన్‌స్పైర్‌లో ధూళిమిట్ట విద్యార్థుల ప్రతిభ

### రాష్ట్ర స్థాయికి ఎంపిక

**ప్రజాపక్షం/మద్దూర్:** ధూళ్మిట్ట బాలికల ఉన్నత పాఠశాల సిద్దిపేటలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శన 2025లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ అద్భుతమైన ప్రతిభతో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో ధూళ్మిట్ట పాఠశాల విద్యార్థి ఎం.శ్రావాణి,గైడ్ టీచర్ శ్రీనివాస్ రెడ్డి సహాయంతో రూపొందించిన 'వేగంగా ప్రయాణించే వాహణాల నుండి వీచే గాలి ద్వా విద్యుత్ ఉత్పత్తి ప్రమాదాల నివారణ' అనే ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది.అదే విధంగా జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో కూడ ధూళ్మిట్ట పాఠశాల విద్యార్థి కె.సంజన గైడ్ టీచర్ సహాయంతో వ్యాస రచనలో జిల్లా స్థాయి ద్వితియ బహుమతికి ఎంపి కావడం జరిగింది.ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి,ఇరువురు విద్యార్థులను గైడ్ టీచర్ శ్రీనివాస్ రెడ్డిలను అభినందించారు.రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ చాటి మొదటి స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు.ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు,వెంకటయ్య,నాగరాజు,సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి..

## తన లక్ష్యం ఎమ్మెల్యే కావడమే...

### కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**ప్రజాపక్షం/రామాయంపేట:** మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లుగా విద్యార్థులు కళలు కనడంతో పాటు వాటిని సాకారం చేసుకోవాలన్న లక్ష్యంతో ముందుకు సాగితే విజయం మనదే అవుతుందని విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని వాటిని సాధించాలని బిఆర్ఎస్ మెదక్ అసెంబ్లీ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. రామాయంపేట పట్టణంలోని మాడల్ స్కూల్‌లో తాగునీటి కొరత ఉందని తెలుసుకున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సుమారు లక్ష రూపాయల వ్యయంతో తాగునీటి శుద్ధి యంత్రాన్ని పాఠశాలకు బహుకరించి శుక్రవారం ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయడంలో ఎంతో తృప్తి ఉంటుందన్నారు. తాను ఎమ్మెల్యే కావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని రాబోయె రోజుల్లో తప్పనిసరిగా ఎమ్మెల్యే అవుతానన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చిన తాను ముందుంటానని బరోసా కల్పించారు. నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. అనంతరం మాడల్ స్కూల్ సిబ్బంది తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. మాజీ మున్సిపల్ చైర్మెన్ పల్లె జితెందర్‌గౌడ్, నాయకులు కొండల్‌రెడ్డి, సిద్ధరాంరెడ్డి,



హైమద్, చింతల రాములు, బానప్పగారి నర్సారెడ్డి, శ్యాంరెడ్డి, మల్యాల కిషన్, దోమకొండ శ్రీనివాస్, బాను, రాజు యాదవ్‌తో పాటు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కల్లాన్ని తగలబెట్టొద్దు




**ప్రజాపక్షం/నర్సాపూర్:** వరి కొయ్య కల్లాన్ని తగలబెట్టవద్దని గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని ఖాజిపేట్ గ్రామంలో మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కొయ్య కల్లాన్ని తగలబెట్టడం వల్ల నేల లోని సేంద్రియ పదార్థాలు పోషకాలు నాశనమవుతాయన్నారు. నేలలోని వాన పాములు, సూక్ష్మ జీవులు వెడితో చనిపోతాయని, వాయు కాలుష్యం పెరిగి కార్బన్ ఉద్గారాలు వాతావరణ మార్పులకు దారితీస్తాయని అన్నారు. కోత తర్వాత వరి కొయ్యను కాల్చకుండా ఉంచాలని పొలంలో నీరు వేసి ట్రాక్టర్ తో దున్నినట్లయితే వరిగడ్డి కుళ్ళి పంటకు సేంద్రియ అందుతుందని తర్వాత నాటు వేసుకోవాలన్నారు. విద్యార్థులు అమూల్య, సౌమ్య, షబ్రిన్, మధులిక, రక్షిత, నందిని, హేమ బిందు, శ్వేత, పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల కోసం సమన్వయంతో అన్ని ఏర్పాట్లు

### అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**ప్రజాఫక్షం/ సంగారెడ్డి** : పంచాయతీ ఎన్నికల కోసం సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ,జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ అదికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సామాగ్రి పంఫిణి కేంద్రాలు తిరిగి ఎన్నికల నిర్వహణ తరువాత ఎన్నికల సామాగ్రి స్వీకరణ కేంద్రాలను ఏర్పాటుచేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే బీసీ రిజర్వేషన్ విషయంలో బిసి డెడికేషన కమీషన్ నివేదికను అనుసరించి చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలపై పిర్యాదులను స్వీకరించి షెడ్యూల్ ప్రకారం తుది జాబితా ప్రకటించాలని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో సర్పంచ్ ,వార్డు సభ్యుల ఎన్నికలు జరిగేలా అవసరమైన అన్ని రకాల జాగ్రత్తు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డిపిఓ సాయిబాబా ,ఎంపిడీఓలు అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో పాడిగేదె మృతి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మేతకని వెళ్లిన పాడిగేదె ప్రమాదవశావత్తు కరెంట్‌షాక్‌కు గుర్రై అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని రత్నాపూర్ గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. బాదితులు, గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కండెగారి నర్సింలు, బైరమ్మ దంపతులు తమకున్న కొద్దిపాటి పొలంలో వ్యవసాయం చేసుకుంటూ దానికి తోడుగా పాడిగేదెలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రతిరోజు మాదిరిగానే తనకున్న బర్రెలను మేతకోసమని గ్రామ శివారులోని మల్కబంధం కోత్తపేట కట్టుకాలువ, ఊట్లోళ్ల బావిపరిసర పొలాలలోకి తీసుకెళ్లాడు. తన కూతురు లావణ్యను బర్లవద్ద ఉంచి వరికోత మిషన్ గురించి నర్సింలు అక్కడి నుంచి వెళ్లాడు. బర్రెలు అక్కడి నుంచి మేత మేసుకుంటూ సమీపంలో ఉన్న ఊట్ల శ్రీనివాస్, ఊట్ల రాజు పొలాలలోకి వెళ్లాయి. వరి కోత మిషన్‌కు అడ్డుగా ఉన్నాయని తొలగించి పడేసిన విద్యుత్ సర్వీస్ వైర్ ప్రమాదవశావత్తు బర్రె కాలుకు తగిలి పొలంలో ఉన్న మిషన్ టైర్ల గుంతలలో పడిపోయి విలవిల కొట్టుకుంటూ అక్కడికక్కడే చనిపోయిందని కండెగారి నర్సింలు, బైరమ్మ దంపతులు బోరున విలపిస్తూ తెలిపారు. ఒక్కసారిగా అరవడంతో వాటి కావలిగా ఉన్న నర్సింలు కూతరు లావణ్య బర్రెను ముట్టుకునేందుకు వెళ్తుండగా చూసిన ఇరుగుపొరుగు పొలాల రైతులు ఆమెను వద్దని, బర్రె దగ్గరకు వెళ్లొద్దని గట్టిగా అరిచి వారించడంతో లావణ్యకు పెను ప్రమాదం తప్పిందని సమీప రైతులు తెలిపారు. రూ. లక్షా50వేలు ఉంటుందని, పాడిగేదెల పోషణపైనే ఆదుకోవాలని నాయకులు ఉడుత శివులు, కండెగారి ఆంజనేయులు, అల్లం నర్సింలు, కండెగారి మల్లేశ్, గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

## 25న అమ్మవారి యాగమండప ప్రారంభోత్సవం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శ్రీబగలాముఖి శక్తిపీఠంలో ఈ నెల 25న ఆదివారం శ్రీబగలాముఖి యాగమండప ప్రారంభోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్టు అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ తెలిపారు. అమ్మవారి అనుగ్రహ ఆశీస్సులతో శ్రీఅనసూయంబాసమేత శివానందనాథ గురుదేవుల ( బ్రహ్మలీన బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథశాస్త్రీ గారి) దివ్యాశీస్సులతో శ్రీబగలాముఖి శక్తిపీఠ వ్యవస్థాపకులు నిరంతర శ్రీబగలా ఉపాసకులు బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ధర్మపత్ని శాస్త్రుల లక్ష్మి అమ్మగారి సంకల్పం మేరకు నిర్మించిన దివ్య భవ్య సుందరమైన శ్రీబగలాముఖి యాగమండపమును అమ్మవారి భక్తుల ఆనందోత్సవాల మద్య అంగరంగవైభవంగా ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. శ్రీవిద్యా ఉపాసకులు, సహస్రాక మార్గదర్శకులు బ్రహ్మశ్రీ గంగవరం నారాయణశర్మ గురువు ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం 8గంటలకు ధ్వజారోహణము, గోపూజ, గౌరీ గణపతిపూజ, స్వస్తి పుణ్యాహావచనము, నాందీ సువర్ణాభ్యుదయికము, దేవతా ఆహ్వానము, అంకురార్పణము, పంచగవ్యప్రాశనములు, రక్షఘ్న మంత్ర పఠనము, ఆచార్యదిరుత్విగ్వరణము, కంకణ దారణము, అగ్ని మథనము, యాగశాల ప్రదక్షిణ పశ్చిమ దిక్ద్వాజా పూర్వక యాగశాలాప్రవేశం, అఖండ దీపస్థాపన, నవగ్రహ వాస్తు మండపారాధన, ప్రధాన దేవత కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, మహాగణపతి హోమం, నవగ్రహ వాస్తు మండల దేవతా మంత్ర హోమములు, ప్రధాన దేవతామంత్ర హవనము, శ్రీబగలాముఖి అమ్మవారి మూర్తి అగ్న్యుత్తారణ పూర్వకబింబశుద్ధి జలాధివాసం, ధాన్యాధివాసం, శయ్యాధివాసం, మూర్తిప్రతిష్ఠ, మహాపూజ, పూర్ణాహుతి, అవభృథము, మహానీరాజనం, తీర్థప్రసాద వితరణము, మహాదాశీర్వచనము, రుత్విక్ సన్మానము, అన్నప్రసాదవితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## గుడికిబడికి వెళ్లే దారుల్లో వైన్స్‌ల కలకలం

### ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపులు




**ప్రజాపక్షం/నిజాంపేట్:** కేంద్ర ప్రభుత్వం వైన్ షాపులను జాతీయ రహదారులకు 500 మీటర్ల దూరంలో జనసంచారం లేని స్థలాలలో ఏర్పాటు చేయాలని నిబంధనలను సూచించినప్పటికీ మండల కేంద్రం లోని రెండు వైన్ షాప్ లు నిబంధనలకు విరుద్ధంగా నిత్యం జనాలతో కిక్కిరిసిపోయే రోడ్డు పక్కన రెండు వైన్ షాపులు ఉండడం వలన వచ్చి పోయే వాహనాలకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డుకు ఎదురుగా జిల్లా పరిషత్తు హై స్కూలు ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి స్కూలు ఉన్నందున రోడ్డుపై వెళ్తున్న విద్యార్థులకు అనేక ఆటంకాలకు గురవుతున్నారు. బాల బాలికలు ఈ రోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్నారు. జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించి వైన్ షాపులను గ్రామానికి దూరాన ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వరికొయలను రైతులు కాల్చరాదు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** వరికొయ్యలను కాల్చడం వల్ల భూమిఇ ఎంతో నష్టం కలుగుతుందని మండల వ్యవసాయ అధికారి లావణ్య అన్నారు. శ్రువారం పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలను ఆమె అందజేశారు. భూమి పైపొరలో ఉండే సేంద్రియం తగ్గిపోయి పంట దిగుబడి సైతం తగ్గిపోయే ప్రమాదం ఉందని, భూమిలో కూడా సారం తగ్గిపోయి చౌడు భూమిగా మారే ప్రభుత్వం ఉంటుందని ఏఓ అన్నారు. వరి కొయ్యలను కాల్చడం బదులు వరి పంట కోసిన తరువాత పొలానికి నీరు పారించి ఎకరాకు 150 కిలోల సింగల్ సూపర్ పాస్పెట్ పొలంలో వేసి 15రోజల తరువాత కలియ దున్నాలని ఆమె అన్నారు. భూమిని కలియదున్నడం వల్ల వరి గడ్డి అంతా కుళ్లిపోయి సేంద్రియ కర్బనం స్థాయి పెరుగుతుందని ఆమె తెలిపారు. రైతులు వరి కొయ్యలను ఎట్టి పరిస్థితులలో కాల్చకూడదని ఆమె సూచించారు. ఏఈఓ మౌనికఉన్నారు.

## కోడిపాక గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు

### -ఎస్ఐ శ్రీదర్ రెడ్డి

**ప్రజాఫక్షం/ హత్నూర** : హత్నూర మండలంలోని కోడిప్యాక గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు గ్రామ పెద్దు సమావేశం అయినట్లు ఎస్ఐ శ్రీదర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కోడి ప్యాక్ గ్రామంలో గ్రామపెద్దలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి ఆ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్థులకు చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఒక్క సిసి కెమెరా 1000 మందితో సమానమన్నారు. దొంగ తనాలు, దోపిడీలు అరికట్టవచ్చన్నారు. గ్రామ ంలో ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరిగినాకెమెరాల ద్వార కనిపెట్టవచ్చన్నారు.

## వాహనదారులకు తగు జాగ్రత్తలు అవసరం

### కొండాపూర్ ఎస్,ఐ సోమేశ్వరి




**ప్రజాఫక్షం/ కొండాపూర్** : వాహనదారులకు తగు జాగ్రత్తలు అవసరమని కొండాపూర్ ఎస్,ఐ సోమేశ్వరి తెలిపారు. శీతాకాలం తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం, సాయంత్రం ,రాత్రి వేళ్లలో పొగమంచు పేరుకు పోవడం వల్ల రహదారులపై ముందు ఉన్న వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఈ సమయంలో ప్రమాదాలు జరగకుండావాహనదారులు ప్రత్యేక తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి సూచించారు. స్పష్టమైన గాజు ఉన్న హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వేగం తగ్గించి ముందున్న వాహానానికి సురక్షిత దూరం పాటించాలని రిఫ్లెక్టివ్ జాకెట్లు స్టిక్కర్లు వాడుకోవాలని సడన్ బ్రేకులు వేయకుండా జాగ్రత్త నడపాలని ఫోర్ వీలర్ డ్రైవర్లు వేగం తగ్గించి నెమ్మదిగా జాగ్రత్తగా నడపాలని ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని శీతాకాలంలో రోడ్లపై వాహన దారులు,జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి విజ్ఞాప్తి చేశారు.

## స్వామి అయ్యప్ప మహాపడి పూజలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**ప్రజాఫక్షం/కంది :** జిల్లాలోని కంది మండలం ఇంద్రకరణ్ గ్రామంలో కన్య స్వాములు బుర్ర ప్రవీణ్ ,పుర్ర నవీన్, స్వాముల ఆధ్వర్యంలో వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఉదయం ప్రారంభమైన పూజా కార్యక్రమాలు వేధఘోషలతో సంప్రదాయ మంత్రోచ్చారణల మద్య ఘనంగా సాగాయి. ఆద్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి ,సౌహర్థాన్ని పెంపొందిస్తాని చెప్పారు. ఎమ్మెల్యే చింతాప్రభాకర్‌ను నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. బుచ్చిరెడ్డి, చింత సాయినాథ్, ఆర్ వేంకటేశ్వర్లు ,ప్రభాకర్ ,నర్సప్ప పుర్ర నారాయణ, యాదవ్, పుర్ర మహిపాల్ యాదవ్ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాల కట్టడికి అవగాహనే ముఖ్యం

## జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్

**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ ఆదేశానుసారంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు ,మాదక ద్రవ్యాల మత్తులో జీవితాలను అంధకారంలోకి నెడుతున్న యువత, జిల్లాలో మహిళల భద్రత వంటి అంశాలపై జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలోఅవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురకుంటున్న సమస్య, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అని అన్నారు. అత్యాశకు పోయి సైబర్ నేరాల బారిన పడవద్దని యువతకు సూచించారు. అమాయక ప్రజలు బలహీనతే సైబర్ నేరగాళ్ల బలంగా వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని ,ప్రతి ఒక్కరు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉన్నపుపడే సైబర్ నేరాలను అరికట్టవచ్చునన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే 48 గంటల లోపు 1930 కు కాల్ చేసి, ఎస్ సి ఆర్ బి (https \\ www cybercrime.gov,in) పోర్టల్ నందు కాంప్లెయింట్ నమోదు చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై పటాన్‌చెరు ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి పారిశ్రామిక వాడలలో ఉద్యోగులకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం ,ఆన్లైన్ మోసాలు, మహిళలు భద్రత తదితర అంశాల గురించి అవగాహన కలిగించడం జరిగింది. డ్రగ్ మహమ్మారి భారినుండి కుటుంబ జీవితాలను పాడు చేసుకుంటున్నారని ,మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి దూరంగా ఉండి భవిష్యత్తుపై దృష్టి సారించాలన్నారు. తల్లిదండ్రులుపిల్లల కదికలు వారి స్నేహితుల నడవడికను కనిపెట్టాలని అన్నారు. జిల్లాలో గంజాయి, అక్రమ రావాణా పై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మొపుతుందని గంజాయి పండించిన అక్రమ రవాణా చేసినా ,అమ్మిన సేవించిన చట్ట రీత్య కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తూ షీటీం బృందాలు వివిధ కళాశాలలు, పని ప్రదేశాలలో రద్దీ ప్రాంతాలో నిఘా వేస్తూ ఆకతాయిలకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.



మహిళలు ఏలాంటి వేదింపులకు గురైన జిల్లా షీటీం నెంబర్ 8712656772 కు కాల్ చేసి హట్స్ ఆప్ ద్వారా సమాచారం అందించాలని అన్నారు. ట్రాపిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలని మోటర్ సైకిల్ నడేపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించాలని, వాహనాలు నడుపుతూ సెల్ పోన్ మాట్లాడ కూడదని వాహనాలను పరిమిత వేగంలో నడపాలని సూచించారు. ముఖ్యంగా మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## బూటకపు ఎన్‌కౌంటర్లను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి

**ప్రజాపక్షం/ వరంగల్:** మార్చి 31 నాటికి మావోయిస్టులను అంతమొందిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సహాయ మంత్రి బండి సంజయ్ పదేపదే ప్రకటిస్తూ అంతులేకుండా బూటకపు ఎన్కౌంటర్లు జరిపిస్తూ వందలాది మంది మావోయిస్టులను, ఆదివాసీలను క్రూరంగా హతమార్చడాన్ని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత కిరాతకంగా, పాశవికంగా మావోయిస్టులపై చేస్తున్న మారణకాండను ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించాలన్నారు. నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి, అవినీతిని అంతమొందించటానికి, దారిద్రాన్ని రూపుమాపడానికి ఆదివాసీల పేద ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం గడువు విధించగలదా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు, ఆదివాసీల సమస్యలు పరిష్కరించలేని, కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయల అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసేందుకే మావోయిస్టులను రూపుమాపేందుకు కంకణం కట్టుకున్నదన్నారు. పౌర సమాజం స్పందించకుంటే ఫాసిస్టు విధానాలు ఇలానే కొనసాగి భవిష్యత్తులో ప్రజాస్వామ్యానికే ప్రమాదం వాటిల్లుతుందన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలతో చర్చలకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం ఈ దేశ పౌరులైన పేద ప్రజల సమస్యలపై నిస్వార్థంగా పోరాడుతున్న మావోయిస్టులతో చర్చలకు ఎందుకు అంగీకరించడం లేదో చెప్పాలన్నారు. ప్రజా సమస్యలు ఉన్నంతవరకు, దోపిడీ ఉన్నంతవరకు పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయనే విషయాన్ని పాలకులు గమనించాలన్నారు. ఎన్ కౌంటర్లపై తక్షణమే సమగ్రమైన న్యాయవిచారణ జరపాలని వెంకట్రాములుడిమాండ్‌చేశారు.



# జర్నలిస్టు గిరి ప్రసాద్ సంస్మరణ సభ

**ప్రజాఫక్షం/ పటాన్‌చెరు :** రామచంద్రపురంలోని లక్ష్మి గార్డెన్‌లోజర్నలిస్టు గిరిప్రసాద్ సంస్మరణ సభ శుక్రవారం రోజు పటాన్చెరు నియోజకవర్గ జర్నలిస్టు ఆద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకులు, అధికారులు ,నియోజకవర్గ స్థాయి జర్నిలిస్టులు జిల్లా స్టాపర్లు గిరి ప్రసాద్ మిత్రులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ గిరిప్రసాద్‌తో నాకు 20 ఏళ్ల అనుబంధం ఉన్నదని తాము ఎప్పుడు ఏభాద ఉన్న తన ముఖంలో కనిపించకుండా చిరునవ్వుతో పలకరించేవాడని, జర్నలిస్టు వృత్తిలో ఇలాంటి వారు అరుదుగా ఉంటారన్నారు. గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు అంటే కత్తి మీద సాము లాంటి దని , వారికి అనేకనేక ఒత్తిడీలు ,బెదరింపులు ఉంటాయని అన్నిటిని అదిగమించి అందరి మనస్సులను గెలుచుకున్న గిరి గొప్ప మనస్తత్వం కాలవారని అన్నారు. డిఎస్పీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పోలీసుల వృతి,జర్నలిస్టుల వృత్తి ఒకటేనని తాము ఆరోగ్యాలను లెక్కచేయకుండా కవరేజ్ కోసం ఉరుకులు ,పరుగులు, పెడుతుంటారని ఎప్పుడు తింటారో, తెలియదు అన్నారు. ప్రతి ఒక్కరు సమాజం కోసమే కాకుండా తమ తమ ఆరోగ్యాలను కూడ చూసుకోవాలని అప్పుడే తన కుటుంబం కూడా మంచిగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక జర్నిలిస్టు తమ ఆరోగ్యం కోసం పట్టించుకొని రోజులో ఒక గంట అయినా ఎక్స్‌సైజ్ లాంటివి చేసి ఫిట్నెస్ గా ఉండాలని అన్నారు. పలువురు జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ గిరితో 20 సంవత్సరాల అనుభందాన్ని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. హార్ట్ ఏటాక్ వచ్చి చనిపోవడం చాల మందిని కలిచివేసిందన్నారు. తాను 2008 నుండి ఎమ్మెల్సీ డిజికేబుల్ మెజో టీవీ మొదలుకొని హెచ్ ఎంటీ లాంటి చానల్లో పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు.జర్నిలిస్టు గిరి మరణం నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు తీరని లోటని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆదర్శరెడ్డి ,తొంట అంజయ్య, టెంపుల్ చైర్మెన్ సుదాకర్, యాదవ్, శశిదర్‌రెడ్డి, నరసింహారెడ్డి మేరాజ్‌ఖాన్, సీనియర్ పాత్రకేయులు సుదాకర్, ఖాన్ ,మెట్టు శ్రీదర్ బంధం కొమ్ము సాయి, ఓంప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు 2025 నర్సంపేట మండల స్థాయిలో నిర్వహించారు నర్సంపేట జీవీ వి ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి మండల విద్యాధికారి సారయ్య మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకొని శాస్త్రీయ అవగాహనను కలిగి ఉండి నిత్యజీవితంలో సైన్స్ ను అనువదించుకుంటూ ఆలోచించుకుంటూ ఎందుకు ఏమిటి ఎలా అన్న ఆలోచన దృక్పథంతో ముందుకు సాగి, భారతదేశానికి నోబెల్ ప్రైసెస్ తీసుకొచ్చేలా ఎదగాలన్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన భారత దేశం శాస్త్ర విజ్ఞానంలో ముందుండాలని, నోబెల్ ప్రైసెస్ను సాధించాలన్న లక్ష్యంతో విద్యార్థులు చిన్ననాటి నుండే సైన్స్ పట్ల ఇష్టాన్ని ఏర్పరచుకొని అధ్యయనం చేయాలని, ప్రయోగాల పట్ల మక్కువ చూపాలన్నారు. ప్రతి సంవత్సరం జన విజ్ఞాన వేదిక ఎంతో శ్రమకోర్చి రాష్ట్ర వ్యాప్తంగా చెకుముకి సైన్స్ సంబరాలను డాక్టర్ సివి రామన్ జన్మదినోత్సవం రోజున ప్రారంభించి పాఠశాల స్థాయిలో మండల స్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తూ, విద్యార్థిని విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన కలిగిస్తున్నారని జన విజ్ఞాన వేదికను అభినందించారు. నర్సంపేట మండలంలో 28 పాఠశాలల నుంచి విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం మండల స్థాయిలో ప్రథమ ద్వితీయగా నిలిచిన పాఠశాలల విద్యార్థులకు బహుమతులను సర్టిఫికెట్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ రామకృష్ణ, జెవివి బాధ్యులు బూరుగు నవీన్, చెకుముకి జిల్లా కన్వీనర్ ఎండి రాయబోస్, చెకుముకి రిసోర్స్ పర్సన్స్ చంద్రశేఖర్, అర్జున్ సాగర్, బుచ్చి రాములు, ఉమామహేశ్వర్, రమేష్, రాజేశ్వరి, నందగోపాల్ పాల్గొన్నారు.



## బాలలు ఆపదలో టోల్‌ప్రీ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఆపదలో ఉన్న బాలలు ప్రభుత్వం కల్పించిన టోల్‌ఫ్రీ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలని స్వయం కృషి సంస్థ నిర్వాహకులకు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. బాలల హక్కుల, బాలల సమస్యల పరిష్కారం, బాలల సమగ్ర పరి రక్షణ కొరకు చేస్తున్న నిరంతర కృషి చేస్తున్న బెజ్జంకి ప్రభాకర్‌ను పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో పాఠశాల కరెస్పాండంట్ పాశికంటి రమేష్, ప్రిన్సిపాల్ నవితలు శాలువా, షిల్డ్ తో ఘనంగా సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, బాలబాలికలుపాల్గొన్నారు.

## నెక్కొండలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

### ముదిరాజ్ సమాజం ఐక్యతకు నిదర్శనం

**ప్రజాపక్షం/నెక్కొండః** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని నెక్కొండ మండల కేంద్రంలో ముదిరాజ్ సమాజం ఘనంగా నిర్వహించింది. ముదిరాజ్ ముద్దుబిడ్డలు జెండా ఆవిష్కరణ చేసిన ఈ కార్యక్రమం సమాజ ఐక్యతను వారసత్వాన్ని ప్రతిబింబించేలా సాగింది. కుల పెద్ద దుండి రవి, మండలాధ్యక్షుడు తోట సాంబయ్య, సమాజ పెద్దలైన దుర్గాల కనకయ్య, చొప్పరి పెద్ద దూడయ్య, మౌటం కృష్ణంరాజు, గొడుగు వెంకటయ్య తదితరులు పాల్గొని మత్స్యకారుల కృషిని, వారి జీవన విధానాన్ని గుర్తు చేశారు. మహిళా అధ్యక్షురాలు తోట పద్మ, డైరెక్టర్ దుండి ఆలియా, దుండి సరోజనతో పాటు కుల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సాంప్రదాయం... సేవ,..సకల్పం సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమం ముదిరాజ్ సమాజం ఏకతా భావాన్ని మరింత బలపరిచింది.

## మత్తులో మద్యం ప్రియుడు

**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ తహసీల్దారు కార్యాలయం ప్రధాన గేట్ వద్ద ఒక వ్యక్తి రోడ్డు పక్కనే కూర్చుని మత్తులో లోకాన్ని మరిచి నిద్రలోకి జారుకున్న దృశ్యం స్థానికులను ఆకర్షించింది. ఉదయం పూటే కార్యాలయం వద్ద ప్రభుత్వ పనుల కోసం రాకపోకలు జరుగుతుండగా, ఆసక్తికరంగా ఈ మద్యం మత్తులో ఉన్న వ్యక్తి నిర్లక్ష్యంగా కూర్చోవడం ప్రజల్లో వ్యంగ్య వ్యాఖ్యలకు దారితీసింది. పగటిపూట ఓ ప్రభుత్వ కార్యాలయం గేటు దగ్గరే ఇలా మత్తులో ఉండడం చూసి పలువురు నియంత్రణ కట్టడాలు, డీ అడిక్షన్ ప్రచారాలు చేస్తున్నామని ప్రభుత్వం చెప్పుకుంటుంది. అయితే ఇక్కడి దృశ్యం మాత్రం కథ వేరు చెబుతుందని వ్యాఖ్యానించారు. మరికొందరు డ్రింక్ అండ్ రిలాక్స్ పాలసీ కొత్తగా వచ్చినట్టుంది అని చమత్కరించారు. ప్రజా ప్రదేశాల్లో మద్యం సేవనం, మత్తులో తిరగడాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నప్పటికి నెక్కొండ తహసీల్దారు కార్యాలయం వద్ద కనిపించిన ఈ దృశ్యం వ్యవస్థలో ఉన్న లోపాలనే తిరిగి గుర్తు చేసిందని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వ కార్యాలయం ఎదుట మత్తులో నిద్రిస్తున్న వ్యక్తి ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## నెక్కొండలో వరంగల్ 44 వరి రకం క్షేత్ర ప్రదర్శన

**ప్రజాపక్షం/నెక్కొండః** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం తెలంగాణ వ్యవసాయశాఖ సంయుక్తంగా వానాకాలం..2025 రైతులకు ఉచిత పునాది విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టాయి. ఈ పథకం కింద నెక్కొండ మండలంలోని 18 రెవెన్యూ గ్రామాలకు, ప్రతి గ్రామానికి ఇద్దరు రైతుల చొప్పున వరంగల్....44(సిద్ధి) వరి రకం 10 కిలోల సంచి చొప్పున మొత్తం 18 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెక్కొండ గ్రామానికి చెందిన రైతు చొప్పరి సూరయ్య పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ డబ్ల్యూజిఎల్..44 రకం 140 రోజుల నిడివి కలిగి ఉల్లికోడు, కాటుక వంటి తెగుళ్లను తట్టుకొని మంచి దిగుబడి ఇస్తుందని తెలిపారు. సహాయ సంచాలకులు నర్సంపేట కె దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రకం చౌడును తట్టుకొని పాదులు బలంగా ఉడడం వలన తుఫానుల సమయంలో పడిపోకుండా నిలబడుతుంది సన్నరకం కావడంతో అధిక దిగుబడి లభిస్తుందని, ప్రభుత్వ బోనస్ కూడా వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ పథకం ప్రధాన లక్ష్యం గ్రామాల్లో రైతులు స్వయంగా నాణ్యమైన విత్తనం తయారు చేసుకొని ఇతర రైతులకు కూడా తక్కువ ధరకు అందించడం చేయవచ్చునని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రమ్య, మండల వ్యవసాయాధికారి ఏ నాగరాజు, ఏఈవోలు బి వసంత, అఖిల్, రైతు నాయకులు గరికపాటి కృష్ణారావు, కిషన్ రెడ్డి, బైరు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార కమిషనర్‌ను కలిసిన బల్దియా కమిషనర్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డి శుక్రవారం హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించనున్న సమాచార హక్కు చట్టం అమలుపై ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో పాల్గొనడానికి విచ్చేసిన నేపథ్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అందించారు.

## జర్మనీ దేశ ప్రతినిధులతో సమావేశమైన మేయర్ కమిషనర్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జర్మనీ దేశ ప్రతినిధులతో స్టామ్ వాటర్ డ్రైన్‌ల ఏర్పాటు తదితర అంశాలపై ఏర్పాటుచేసిన సమవేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, డిఎఫ్‌క్ష శంకర్ లింగం, సిహెచ్ఓ రమేష్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్, రాడేకర్, ఈఈ మాధవిలత, ఇరిగేషన్ డిఈఈ హర్ష వర్ధన్, బల్దియా డిఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతనహైర్ బస్ ప్రారంభం

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట డిపోలో నర్సంపేట నుండి వరంగల్‌కు వెళ్లే పల్లె వెలుగు బస్సును వరంగల్ జిల్లా హైర్ బస్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అద్దె బస్సుల గౌరవ అధ్యక్షులు లక్కం ప్రభాకర్, డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి లు ప్రారంభించారు. ఈసందర్భంగా నర్సంపేట డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణ కోసం ఈ సర్విస్ ను ప్రారంభించడం జరిగిందని, సురక్షితమైన ప్రయాణం కొరకు టిస్ ఆర్టిసి సేవలను ఉపాయోగించుకొవాలని కోరారు. ఈ కార్యకమంలో వరంగల్ రీజినల్ కన్వీనర్ మారపేల్లి రామ్‌రెడ్డి, లింగారెడ్డి, డిపోఎడ్ గార్డ్ వీరారెడ్డి, గోవర్ధన్, వేములరవి, మేడిపల్లి వెంకన్న, అశోక్ రెడ్డి, శ్రీనివాస్, రాంబాబు, రాము, భాస్కర్‌రెడ్డి, లక్కం వేణు, కట్ల ప్రశాంత్, లక్కం శ్రీను, బండారి సుమన్, రవిందర్, రంజిత్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ పిఏసిఎస్ పాలకవర్గం యథావిధిగా కొనసాగింపు

**ప్రజాపక్షం/నెక్కొండ:** నర్సంపేట నియోజకవర్గంలో కొన్ని పిఏసిఎస్ పాలక మండలిలలను రద్దు చేసిన నేపథ్యంలో సంబంధిత సభ్యులు హైకోర్టును ఆశ్రయించగా, తిరిగి ఎన్నికలు జరిగే వరకు ప్రస్తుత పాలకవర్గాలు కొనసాగాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా సహకార అధికారి నీరజ ఆదేశాలపై నెక్కొండి పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, డైరెక్టర్లు యథావిధిగా కొనసాగుతున్నట్లు పిఏసిఎస్ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఈఓ మోడెం సురేష్, డైరెక్టర్లు నాగేంద్రమ్మ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారుడు రాయపురం సాంబమూర్తి ఇంటి భూమి పూజ కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డిలు హాజరై పూజ నిర్వహించారు. అవసరాల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ గృహాలు పేదలకు ఆశ్రయంగా నిలస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, సాయికృష్ణ, చెన్న కేశవులు, భాను, రఘు, సింగం ప్రశాంత్, కాంగ్రెస్ మహిళా విభాగం నియోజకవర్గ నాయకురాలు రామారపు శిరీషతో పాటు కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## దారి వెడల్పు చేయాలని వినతి

**ప్రజాపక్షం/నెక్కొండ:** బస్టాండ్ రహదారిలో డివైడర్ కారణంగా ఆర్‌టిసి బస్సులతో సహా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో రహదారి వెడల్పు చేయాలని స్థానికులు గ్రామ పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందానికి వినతిపత్రాన్ని సమర్పించారు. అంబేద్కర్ భవనం వద్ద ఉన్న డబ్బాలను తొలగిస్తూ నందమూరి నగర్ కాలనీ వరకు సైడ్ డ్రైయినేజీ అవతల షాపులు ఏర్పాటుకు మార్గం సుగుమం చేయాలని వారు కోరారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని 27వ డివిజన్‌లో ముదిరాజుల కుల దైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముదిరాజ్ మహాసభ అర్బన్ జిల్లా అధ్యక్షుడు బయ్య స్వామి, పెద్దమ్మ గుడి ఆలయ అధ్యక్షులు సత్యనారాయణ, చింతాకుల సునీల్ కుమార్, బాష్పాక సదానందం, పులి అనిల్, సిరబోయిన మహేష్, చేలుకల రాజు, చెమ్మాలసాగర్, వెంకట్, వన్నాల రాజు, రమేష్, చింతాకుల రాధా కృష్ణ, సంగినేని శివ, గోవింద్, జిల్లా అధ్యక్షులు భయ్య స్వామి మాట్లాడుతూ ముదిరాజులను బిసి డిలో నుండి బిసి ఏలో చేర్చాలని రాష్ట్రంలో ముదిరాజ్‌లే ఎక్కువగా ఉన్నారని కానీ వాళ్లు రాజ్యాధికారంలో వెనుకబడి ఉన్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముదిరాజులను గుర్తించి సముచిత స్థానం కల్పించాలని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ ముదిరాజులు ఏ పనిలోనైనా ముందుంటారని చెట్టు, పుట్ట, గుట్ట తిరుగుతూ పాము తేలుకు భయపడకుండా ప్రకృతి సిద్ధంగా దొరికే పండ్లను, పువ్వులను సమాజానికి అందించడంలో ముదిరాజుల పాత్ర గణనీయమైందని మాట తప్పని మడమ తిప్పని వ్యక్తులు ముదిరాజులని ఎవరికి భయపడకుండా, ఎవ్వరికి లొంగకుండా రాజ్యాధికారంలో సముచిత స్థానం కోసం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కోసం ముందు వరుసలో ఉండి పోరాడుతామని తెలిపారు. ఈ సందర్భంగా మత్స్య కార్మిక సంఘ మహిళా మణుల సహస్త్రాలతో ముదిరాజ్ జెండా ఆవిష్కరింపజేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం మహిళా మణులు లక్క ధనలక్ష్మి, యాల అరుణ, బలుసుకూరి వాణి, కళమ్మ, మల్లి కాంబ, సంధ్య, స్వరూప, శైలజ, రమేష్, జాంగో, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సంగ్రామ రణ నినాదం

**ప్రజాపక్షం/రాయపర్తి:** బ్రిటీష్ తెల్ల దొరల చేతిలో బంధీ అయిన భరత మాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర సంగ్రామ మహోద్యమంలో దేశ భక్తులకు తారక మంత్రంలా పనిచేసిన వందేమాతరం గీతం 150 ఏళ్ల పురస్కరించుకొని శుక్రవారం రాయపర్తిలో బీజేపీ మండల అధ్యక్షుడు నూనె అనిల్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్ వద్ద విద్యార్థులతో మానవహారం నిర్వహించి వందేమాతరం గీతం ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్ హాజరై మాట్లాడుతూ.. బంకిమ్ చంద్ర చటర్జీ చేతిలో పురుడోసుకున్న వందేమాతం లక్షలాది మంది దేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచేసి స్వాతంత్ర సంగ్రామ మహోద్యమంలో ముందుండి పోరాడే విధంగా స్పూర్తిగా నిలిచిందన్నారు. 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు మరోసారి దేశభక్తిని పురిగొల్పే విధంగా ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎనగందుల శ్రవణ్, బీజేవైఎం జిల్లా నాయకులు పెండ్యాల గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల అనిల్, మండల ఉపాధ్యక్షుడు చిర్ర నాగరాజు, మండల కార్య



దర్శి కొంగ అశోక్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గారె అశోక్, ఎస్టీమోర్చా మండల నాయకుడు సోడియా సురేష్ నాయక్, బీజేవైఎం మండల కార్యదర్శి జక్కుల సందీప్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బ్రాంచ్ చరిత్ర సృష్టించింది



**ప్రజాపక్షం/వరంగల్:** ఆరోగ్య బీమా రంగంలో అగ్రగామిగా ఉన్న నివా భూపా హెల్త్ ఇన్సూరెన్స్ వరంగల్ బ్రాంచ్ సంచలనం సృష్టించింది. ఈ బ్రాంచ్ కేవలం స్వల్ప వ్యవధిలోనే ఏకంగా రూ. 2 కోట్ల బిజినెస్ మైలురాయిని పూర్తి చేసుకుని అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. ఈ శుభ సందర్భంగా వరంగల్ బ్రాంచ్‌లో అధికారులు, సిబ్బంది కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

**తెలంగాణ హెడ్ అభినందనలు**

ఈ చారిత్రక విజయాన్ని పురస్కరించుకుని జరిగిన వేడుకలకు తెలంగాణ హెడ్ తోట నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వరంగల్ బ్రాంచ్ మేనేజర్ వంశీకృష్ణ నాయకత్వంలో టీమ్ సాధించిన ఈ అరుదైన విజయాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.వరంగల్ బ్రాంచ్ చూపిన వృద్ధి, టీమ్ యొక్క అంకితభావం అభినందనీయం. రూ. 2 కోట్ల బిజినెస్ కేవలం ఒక సంఖ్య కాదు, ఆరోగ్య భద్రత విషయంలో ప్రజల్లో నివా భూపాపై పెరుగుతున్న విశ్వాసానికి, బ్రాంచ్ టీమ్ యొక్క కృషికి నిదర్శనం, అనినాగరాజు కొనియాడారు.

**క్లైమ్స్ వేగంలో నివా భూపా అగ్రస్థానం వంశీకృష్ణ**

ఈ సందర్భంగా మాట్లాడిన వరంగల్ బ్రాంచ్ మేనేజర్ వంశీకృష్ణ, కంపెనీ యొక్క ప్రధాన బలాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. నివా భూపా హెల్త్ ఇన్సూరెన్స్ టీమ్‌కు ఈ విజయం పట్ల ఎంతో గర్వంగా ఉంది. మరీ ముఖ్యంగా, క్లైమ్స్ (బీమా పరిహారం) ప్రాసెసింగ్‌లో అత్యంత వేగంగా, అత్యంత ఎర్లీ క్లైమ్స్ సెటిల్‌మెంట్ చేసే కంపెనీలలో నివా భూపా మొదటి స్థానంలో ఉండటం మాకు గర్వకారణం, అని ఆయన ఉద్ఘాటించారు. క్లైమ్ సెటిల్‌మెంట్ అనేది పాలసీదారులకు అత్యవసర సమయంలో భరోసాను ఇచ్చే విషయం. ఆ విషయంలో మా కంపెనీ అత్యంత పారదర్శకంగా, వేగంగా పనిచేస్తోంది, అని తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి



**ప్రజాపక్షం/నర్సంపేట:** నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోని అధిక దిగుబడులు పొందాలని శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ రమ్యలు అన్నారు. వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి సౌజన్యంతో రైతులకు నాణ్యత కలిగిన విత్తనం అందించాలనే ఉద్దేశంతో వానాకాలంలో డబ్ల్యూజిఎల్ 44 సిద్ధి అనే వరి రకం ను ప్రతి గ్రామం కు రెండు కిలోల సంచులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈరకాన్ని శుక్రవారం ముగ్ధుంపురం గ్రామంలో అల్లీ అశోక్ వ్యవసాయ క్షేత్రంలో పరిశీలించి క్షేత్ర దినోవ్సాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్, రైతులు ఓదయ్య, మాధవరావు, సాంబారెడ్డి, మల్లా రెడ్డి నాయకులుపాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని రాగంపేటలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబులు ముఖ్య అతిధులుగా హాజరై శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని ధాన్యం విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు ఎలగందుల రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్, మాజీ ఉప సర్పంచ్ మీసం రవీందర్, ఎలగందుల దేవేందర్, కుందనపెల్లి జానయ్య, బొమ్మెరబోయిన మహేష్, బొమ్మరబోయిన ప్రవీణ్, మామిడాల ప్రసాద్, వడ్డే మల్లయ్య, సీతారాములు, గొడిశాల మొగిలి, దొంతి యువసేన అధ్యక్షుడు, రాగంపేట సోషల్ మీడియా కన్వీనర్ ముదురు రవి, డ్వాక్రా గ్రూప్ లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## మొక్క జొన్న రైతులపై పట్టింపులేని అధికారులు

**ప్రజాపక్షం/వేలేరు :** మండలంలోని శాలపల్లి గ్రామంలోని మక్కలజొన్న రైతులు పండించిన పంటపై అధికారులకు పట్టింపులేదని బిజెపి మండలఅధ్యక్షుడు కాట్రేవుల రాజుయాదవ్ అన్నారు. శుక్రవారం వేలేరు మండలకేంద్రలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారుమాట్లాడారు, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ధాన్యం కొనుగోలు కార్యక్రమంలో బాగంగా శాలపల్లిలోని రైతులు పండించిన మక్కజొన్నలను కొనుగోలు చేసేవారెవ్వరని అన్నారు. ఇకనైనా అధికారులు శాలపల్లిలోని మక్కజొన్న రైతులపై శ్రద్దవహించి దాన్యం కొనుగోలు చేయా కోరారు.